www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

aashithanews | akshithatelugudaily

గురువారం, డిసెంబర్ 04, 2025 | సంపుటి : 16 సంచిక : 16 | పేజీలు : 9+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్







# కదం తొక్కిన కలం దండు

## మోగించిన అక్షర దండోరా



గర్జించిన జర్నలిస్టులు

డైరెక్టర్ జగన్‌కు సమస్యల తోరణం

మహా ధర్నా గ్రాండ్ సక్సెస్

ఐజేయూ మాజీ అధ్యక్షులు అమర్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, రాంనారాయణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** కలం దండు కదం తొక్కింది. నినాదాలు హోరెత్తాయి. కలం కార్మికులు గర్జించారు. ఐదు ప్రధాన డిమాండ్లతో కూడిన సమస్యల తోరణం ఐఅండ్ పిఆర్ ఇంచార్జీ డైరెక్టర్ జగన్ కు చేరింది. కొత్త అక్రిడిటేషన్, ఇళ్లు, ఇళ్ల స్థలాలు, చిన్న మధ్య తరహా పత్రికలకు పెండింగ్ బిల్లులు, అప్ గ్రేడ్, కొత్త ఎంపానల్ మెంట్ తదితర అంశాలపై జర్నలిస్టులు మిగతా 2లో..





# పనిచేసేటోడికి పట్టం కట్టాలి

త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

ఇప్పటికే 60వేల ఉద్యోగాలు భర్తీ చేశాం

హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు

తెలంగాణ ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం

గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం

బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఏమయ్యిందో చూశాం

రైతుల సంక్షేమానికి పెద్దపీట

సీఎం రేవంత్ రెడ్డి



**హుస్నాబాద్, అక్షిత ప్రతినిధి:** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజాపాలన రెండున్నరేళ్లు మిగతా 2లో..

## హెచ్ఎండిఏ ఖాతాలో మరో వెయ్యి కోట్లు

కోకాపేటలో కాసులు కురిపిస్తున్న వేలం




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** కోకాపేట నియోపొలిస్ భూములకు మూడో విడత వేలం పక్రియ ముగిసింది. బుధవారం ప్లాట్ నెంబర్ 19, 20లోని 8.04 ఎకరాలకు అధికారులు ఈ-వేలం నిర్వహించారు. ప్లాట్ నెంబర్ 19లో ఎకరానికి రూ.131 కోట్లు, ప్లాట్ నెంబర్ 20లో ఎకరం రూ.118 కోట్ల ధర మిగతా 2లో..

# త్వరలో సింగిల్ పేజీ డిజిటలైజేషన్

రెవిన్యూ ప్రక్షాళన.. ఒకే గొడుగు కిందకు ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్

సామాన్యుల చేరువలో రెవిన్యూ సేవలు

భూ హక్కుల నుంచి రిజిస్ట్రేషన్ల వరకు సమూల మార్పులు

2. 29 కోట్ల సర్వే నెంబర్లకు భూధార్ నెంబర్ కేటాయింపునకు చర్యలు

373 నక్షా గ్రామాల్లో రీసర్వేకు సన్నాహాలు

హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ ద్వంద్వవైఖరి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో రెండేళ్లలో రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలో ప్రజల సౌలభ్యం కోసం విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో పాత్రికేయుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మిగతా 2లో..



## తెలంగాణ రైజింగ్‌కు మోడీకి పిలుపు

రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఆహ్వానం

భట్టితో కలసి ఆహ్వానించిన సీఎం రేవంత్ 02

దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం



# కేటీఆర్ ఒక ఫెయిల్యూర్ లీడర్

ప్రతి లబ్దిదారుడికి ఇందిరమ్మ ఇల్లు

ఐదేండ్లలో 17లక్షల ఇందిరమ్మ ఇండ్లు

హుస్నాబాద్ బహిరంగ సభలో మంత్రి వివేక్



**హుస్నాబాద్, అక్షిత ప్రతినిధి :** ఐదేళ్లలో ప్రతి ఒక్క లబ్దిదారుడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఐదేండ్లలో 17లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. పేదల కోసం రేషన్ కార్డుపై మిగతా 2లో..

# పకోడు బాగుంటే మా కళ్లు మండవు

పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం

తెలంగాణకు ఏనాడూ మద్దతు ఇవ్వని పవన్

మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రంగా స్పందించారు. ఎల్బీనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ బిడ్డలు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేసిన కవిత, పవన్ కళ్యాణ్ మాత్రం ఆనాటి నుంచి ఇనాటి వరకు మిగతా 2లో..

## గాంధీభవన్ ముట్టడికి బిజెపి యత్నం

హిందూ దేవుళ్లపై రేవంత్ వ్యాఖ్యలు

అడ్డుకున్న పోలీసులు.. స్వల్ప ఉద్రిక్తత



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు నిరసన చేపట్టాయి. నాంపల్లిలోని గాంధీ భవన్ కార్యాలయాన్ని మిగతా 2లో..

# మంచి భోజనం పెట్టలేవు వెయ్యి కోట్లిస్తావా?

ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

విద్యార్థుల ఆందోళన కనువిప్పు కావాలి

సీఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా రేవంత్ పాలన తీరు ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని మిగతా 2లో..

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపిల ఆందోళన



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. 'కార్పొరేట్ జంగిల్ రాజ్‌కి నో ? కార్మిక న్యాయానికి ఎస్' అని రాసిన బ్యానర్లు పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. కాగా, పార్లమెంటు మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# కదం తొక్కిన కలం దండు

(మొదటిపేజీ తరువాయి)

గొంతెత్తారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షతన చేపట్టిన జర్నలిస్టుల మహా ధర్నా అక్షర దండోరా మోగించింది. చిన్న, మధ్య తరహా పత్రికల సంఘం, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాస్ మాతంగి ఆధ్వర్యంలో చేపట్టిన బుల్లెట్ బైక్ ర్యాలీ కొత్తపేట నుంచి ఐఅండ్ పిఆర్ కార్యాలయం వరకు సాగింది. సమస్యలు పరిష్కరించాలంటూ నినదించారు. పుష్కర కాలంగా పెండింగ్‌లో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇది ఓ ట్రయల్ మాత్రమే ఉద్యమ కార్యాచరణ ఉంటుందని, ఐజేయూ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, (టీయూడబ్ల్యూజే ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణలు హెచ్చరించారు.పన్నెండేండ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మాసాబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు జరిగిన మహా ధర్నా అనూహ్య రీతిలో విజయవంతం అయ్యింది. టీయూడబ్ల్యూజే పిలుపుపై స్పందించి, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి ఎంతో ఉత్సాహంగా, భారీగా జర్నలిస్టులు తరలి రావడం విశేషం. జర్నలిస్టుల నినాదాలతో మహానగరం రోడ్లన్నీ దద్దరిల్లాయి. సమాచార శాఖ చరిత్రలో, ఆ






కార్యాలయం వద్ద ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ధర్నా చేయడం ప్రప్రథమని పోలీసు అధికారులతో సహ పలువురు సీనియర్ పాత్రికేయులు చర్చించుకోవడం విశేషం. ఈ మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలైన తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమాఖ్యలతో పాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌజింగ్ సొసైటీ, జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ, టీజేఏలు సంపూర్ణ మద్దతును ప్రకటించి మహా ధర్నాలో భాగస్వామ్యమయ్యాయి. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎంఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కెఎన్ హరి, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు వి.యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, మధు గౌడ్, ఫైసల్, హెచ్ యూజే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఏ.రాజేష్, ఐ జే యూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాస్ మాతంగి ఈ మహా ధర్నాలో వయోదిక జర్నలిస్టుల సంక్షేమ సంఘం కూడా భాగస్వామ్యం అయ్యింది. ఆ సంఘం నాయకుడు శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఉర్దూ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్, సీనియర్ మహిళా జర్నలిస్టులు విమల, అత్తలూరి అరుణ, వాకటి మంజుల, కళ్యాణం రాజేశ్వరీ తదితరులు మాట్లాడారు. ఈ మహా ధర్నాలో సీనియర్ జర్నలిస్టులు కోటగిరి దైవాదీనం, అహ్మద్ అలీ, మక్సూద్, సుభాష్ రెడ్డి, కొమ్రరాజు శ్రీనివాస్, సంధ్యాల, వి. రమేష్ బాబు, వేముల వెంకటేశ్వర్లు, సోమారపు యాదయ్య, రాజు , రాజు యాదవ్, కూరెళ్ళ శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ ముట్టడికి బిజెపి యత్నం



(మొదటిపేజీ తరువాయి)

ముట్టడించేందుకు ర్యాలీగా బయలుదేరిన బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీజేపీ నేతలు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు గాంధీ భవన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ నేతలు బుధవారం స్పందిస్తూ..నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పే వరకు తాము పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. గాంధీ భవన్‌ను ముట్టడించేందుకు వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్ శ్రేణులు సైతం సమాయత్తమవుతున్నట్లు సమాచారం. గాంధీ భవన్ వద్ద పోలీసులను భారీగా మోహరించారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యల్లో ఎటువంటి తప్పు లేదని కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. నేతల మధ్య ఏమైనా మనస్పర్థలు ఉంటే వాటిని అధిగమించి.. అందరిని కలుపుకుని పోవాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లను ఉదాహరించారని చెప్పారు. అంతేకాని హిందూ దేవుళ్లను కించపరిచే ఉద్దేశ్యం సీఎం రేవంత్ రెడ్డికి ఎట్టి పరిస్థితుల్లో లేదని పార్టీ సీనియర్ నేతలు స్పష్టం చేస్తున్నారు. అదీకాక రేవంత్ రెడ్డి పాలనపై విమర్శించేందుకు బీజేపీ నేతలకు ఏ అంశం దొరకలేదని చెప్పారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వారు ఆక్షేపిస్తున్నారని చెప్పారు.

## మంచి భోజనం పెట్టలేవు వెయ్యి కోట్లిస్తావా?

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేక పోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.

## త్వరలో సింగిల్ పేజీ డిజిటలైజేషన్



(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు వచ్చే ఏడాది జనవరి నెలాఖరు కల్లా రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల సమాచారంతో కూడిన సింగిల్ పేజీ డిజిటలైజేషన్‌ను అందుబాలులోకి తీసుకువస్తామని ,ధరణి పోర్టల్ ద్వారా వచ్చిన యాప్‌ను పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఎన్ఐసీ తగు కసరత్తు చేస్తోందని వివరించారు.

రాష్ట్రంలో నక్షాలు లేని 413 గ్రామాల్లో సరిహద్దుల, భూధార్ నెంబర్ల కేటాయింపు వంటి ప్రధాన అంశాలతో కూడిన సౌకర్యాలు కల్పించేందుకు ప్రయోగాత్మకంగా ఐదు గ్రామాలను ఎంపిక చేసి పని పూర్తి చేశామని , ఈ ఐదు గ్రామాలకు భూదార్ కార్డులు సిద్దంగా ఉన్నాయని తెలిపారు. మిగిలిన 408 గ్రామాల్లో పట్టణ ప్రాంతాలు మినహా 373 గ్రామాల్లో రెండవ విడత కింద సర్వే నిర్వహిస్తామన్నారు. మూడవ విడతగా అన్నిజిల్లాల్లోనూ జిల్లాకు 70 గ్రామాలను ఎంపిక చేసి భూదార్ కార్డులు అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇంతవరకు భూ సమస్యలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులలో అర్హత కలిగిన వాటిని జనవరి నెలాఖరు కల్లా పరిష్కరిస్తామని, ఆ తర్వాత ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాం నుంచి చోటుచేసుకున్న అక్రమాలను వెలికితీసేందుకు గాను ఇంతవరకు రెండు జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ జరుగుతోందని, వాటి ఫలితాలను గమనించి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి అక్రమార్కుల భరతం పడతామన్నారు. గడచిన పది సంవత్సరాలలో ఆనాటి పాలకుల స్వార్ధపూరిత నిర్ణయాల వల్ల విధ్వంసమైన , కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్ధను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో రెండేళ్లలో సామాన్యులకు రెవెన్యూ సేవలను చేరువ చేశామని తెలిపారు. భూ హక్కుల నుంచి రిజిస్ట్రేషన్ల వరకు ప్రతి పౌరుడికి మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్ధలో సంస్కరణలు చేపట్టి అమలు చేస్తున్నామని వెల్లడించారు.

ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ధరణీ దరఖాస్తులకు మోక్షం కల్పించాం. అధికారం చేపట్టిననాటికి 2.45 లక్షల ధరణీ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ తర్వాత మరో నాలుగు లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటినీ పరిష్కరించి ప్రజల సంతృప్తికి తొలి అడుగు వేశాం. ధరణి పోర్టల్ బాధ్యతలను ప్రభుత్వ సంస్ధలకు అప్పగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ధరణి పోర్టల్ నిర్వహణను టెరాసిస్ అనే విదేశీ సంస్ధ నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్ధ ఎన్ఐసికి అప్పగించడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణ రైతుల కోటీ 56 లక్షల ఎకరాల భూమి వివరాలు ఇప్పుడు సురక్షితమైన స్వదేశీ సంస్థ పరిధిలోకి వచ్చాయి. రాష్ట్రంలో రెవెన్యూ సేవలను సరళీకృతం చేయడం, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు దశల వారీగా భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలపై దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు మూడు విడతలుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించగా దాదాపు 9 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. వీరందరికీ నోటీసులు జారీ చేసి దరఖాస్తులు పరిష్కరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి వస్తే గ్రామాలలో రెవెన్యూ వ్యవస్ధను పునరుద్ధరిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని 10,954 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్ వారీగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకునే ప్రక్రియలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులను భర్తీకి చర్యలు చేపట్టడంతోపాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చాం. భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తున్నాం. ఇప్పటికే దాదాపు నాలుగు వేల మందికి శిక్షణ ఇచ్చి లైసెన్స్‌లు జారీ చేశాం. డిసెంబర్ నెల నుంచి మరో మూడు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి గంటల తరబడి చెట్లకింద నిరీక్షించే పరిస్థితికి స్లాట్ బుకింగ్ ద్వారా తెరదించాం. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మూడు దశల్లో ఈ స్లాట్ బుకింగ్‌ను ప్రవేశపెట్టడమేగాక ఆధార్ ఈ సంతకం కూడా అమలు చేసి ప్రజల డబ్బు, సమయం ఆదా చేశాం. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా కార్పొరేట్ స్ధాయిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా నిర్మించాలని నిర్ణయించాం. హిల్ట్ పాలసీపై స్పందిస్తూ నోరుందని ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ఆనాడు ప్రభుత్వంలో ఎమ్ ఎయూడీ మంత్రిగా ఆయనకు నచ్చిన వారికి ముడుపులు చెల్లించిన వారికి ల్యాండ్ కన్వర్షన్ చేశారు. వారికి అవసరమైన ప్రాంతాలను రెసిడెన్షియల్ ప్రాంతాలుగా మార్చారు. మేం అలా చేయలేదు. పారదర్శకంగా క్యాబినెట్ తీర్మానం చేశాం. ఆనాడు కన్వర్షన్ చేసిన ల్యాండ్ వివరాల చిట్టాను విప్పుతామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్‌కు మోడీకి పిలుపు

**రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఆహ్వానం**

**భట్టితో కలసి ఆహ్వానించిన సీఎం రేవంత్**

**దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం**



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :** దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పనిచేసేటోడికి పట్టం కట్టాలి

(మొదటిపేజీ తరువాయి)



పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్ పై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. నెహ్రూ స్ఫూర్తితోనే మేం ముందుకెళ్తున్నాం. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యింది. ఆనాడు ఎస్ఆర్ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయి. రూ.2 లక్షల రుణామాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాదే. వ్యవసాయం దండగ కాదు..పండగ చేసి నిరూపించాం. లక్షా4 వేల కోట్లు రైతుల కోసం మా ప్రభుత్వం ఖర్చు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సులే కాదు..బస్సు ఓనర్లను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అప్పగించాం. అడిగిన ప్రతీ పేద ఇంటికి రేషన్ కార్డు ఇచ్చాం. ఆనాడు దొడ్డు బియ్యం ఇస్తే పశువులకు దాణ పెట్టేవాళ్లు. మా ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నాం. హుస్నాబాద్ లో దేవుళ్లేమైనా పాలించారా?. హుస్నాబాద్లో గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదు. పదేండ్లు హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైంది. గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే భాధ్యత నాది. ఆనాడు సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలే అభివృద్ధి అయ్యాయి. ఐటీఐ కాలేజీలన్నింటిని ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి నెలనెలా రూ.2వేలు ఇస్తున్నాం అని రేవంత్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హా ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో లాగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోనని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా అలస్వతం ప్రదర్శించారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్ఆర్ఎస్పీ ఎలా ఉందో?.. బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలి. దేశంలో అత్యధికంగా వరిని పండించేది మన రాష్ట్రంలోనే. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అని చేసి చూపించింది మన ప్రభుత్వమే. రాష్ట్రంలో రైతుల కోసం రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టాం. రాష్ట్రంలో వందలాది బస్సులకు ఆడబిడ్డలు యజమానులు అయ్యారు. 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. రూ.22,500 కోట్లు పేదల ఇళ్ల కోసం ఖర్చు చేస్తున్నాం. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యాయి. కానీ, హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరెల్లి ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చెయ్యం. త్వరలో గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని సీఎం ప్రకటించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ. 262.78 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్‌లో ఏర్పాటుతో పాటు రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే, రూ. 8.60 కోట్లతో ఖిం యూనిట్ ఆఫీస్ కు శంకుస్థాపన చేశారు. ఇక, రూ. 86 కోట్లతో హుస్నాబాద్ అర్బన్- కొత్తపల్లి ప్యాకేజీ-1లో భాగంగా 4 లైన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. రూ. 58.91 కోట్లతో హుస్నాబాద్- అక్కన్నపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, శ్రీధర్‌బాబు తదితరులు సభలో పాల్గొన్నారు..

## పక్కోడు బాగుంటే మా కళ్లు మండవు

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణకు వ్యతిరేకంగానే ఉన్నారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ నాయకుల దిష్టి కళ్లతో కోనసీమ పాడైందని అనడంపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఏనాడూ దిష్టి పెట్టలేదు. కోనసీమ మాదిరిగా తెలంగాణ కావాలనుకున్నాం. తెలంగాణ బిడ్డల మనసు చాలా గొప్పది, మేము పెద్దగా ఆలోచిస్తాం అని ఆమె అన్నారు. తమ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతున్నా, ఎప్పుడు కూడా జై తెలంగాణ, జై ఆంధ్రా అనే తాము కోరుకున్నామని, తెలంగాణ ఎంత బాగుందో ఆంధ్రా కూడా అంతే బాగుండాలని ఆకాంక్షించామని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రకు ప్రత్యేక హెూదా ఇవ్వాలని నేను పార్లమెంట్‌లో కూడా మాట్లాడాను. పక్కోడు బాగుంటే మా కళ్లు మండవు. పక్కోనిది గుంజుకోవాలనుకునే వాళ్లం కాదు. మేము బాగుండాలని కోరుకుంటాం కానీ, పక్కోడు చెడిపోవాలని అనుకోం. అలా అనుకొని ఉంటే తెలంగాణ ఉద్యమ స్వరూపం వేరేలా ఉండేది. మా బిడ్డలు ప్రాణాలు త్యాగం చేశారే తప్ప, ఒక్క పరాయి రాష్ట్రం వారిద కూడా చేయి ఎత్తలేదని కవిత వివరించారు. ఆనాడు సినిమా నటుడిగా మాట్లాడారు కానీ, ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం అని, ఆయన మాటలు ఆంధ్రా ప్రజలకు ఆపాదిస్తారని కవిత హెచ్చరించారు. కనుక పవన్ కళ్యాణ్ జాగ్రత్తగా ఆలోచన చేసి మాట్లాడాలని ఆమె సూచించారు.

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపిల ఆందోళన



(మొదటిపేజీ తరువాయి)

సమావేశాల రెండో రోజు కూడా ఎస్ఐఆర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. కేంద్ర ప్రభుత్వం దీనిపై డిసెంబర్ 9న చర్చించేందుకు ఆమోదించింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.

## హెచ్‌ఎండిఏ ఖాతాలో మరో వెయ్యి కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

పలికింది. 8.04 ఎకరాలకు హెచ్‌ఎండీఏకు రూ. వెయ్యి కోట్ల మేర ఆదాయం సమకూరింది. మొత్తం 3 విడతల్లో ఆరు ప్లాట్లలోని 27 ఎకరాలకు రూ.3,708 కోట్ల ఆదాయం లభించింది. ఈసారి మొత్తం 44 ఎకరాల భూమిని నాలుగు విడతల్లో హెచ్‌ఎండీఏ వేలం వస్తోంది. కోకాపేట గోల్డెన్ మైల్‌లోని 2 ఎకరాలు, మూసాపేటలోని 15 ఎకరాలకు డిసెంబర్ 5న ఈ-వేలం వేయనుంది.

## కేటీఆర్ ఒక ఫెయిల్యూర్ లీడర్

(మొదటిపేజీ తరువాయి)

సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లుఇస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ సర్కార్లో కేసీఆర్ కుటుంబ సభ్యులు తమ ఆస్తులు పెంచుకుని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు మంత్రి వివేక్. బీఆర్ఎస్ అప్పులకు నెలకు రూ. 5 వేల కోట్ల మిత్తీలు కడుతున్నామని చెప్పారు. యంగ్ ఇండియా స్కూళ్లతో విద్యారంగంపై భారం తగ్గుతుందన్నారు. హుస్నాబాద్ లో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సర్కార్ చేసిన అభివృద్ధితోనే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలిచిందన్నారు వివేక్. కేటీఆర్ ఒక ఫెయిల్యూర్ లీడర్ అని..ఆయన నాయకత్వంలో పనిచేయాలో లేదో ఆ పార్టీ కార్యకర్తలు తెలుసుకోవాలన్నారు.

# విధుల్లో అలసత్వం వద్దు

**మైక్రో అబ్జర్వర్లు తమ విధులను పకడ్బందీగా చేపట్టాలి**

**పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం**




**నిర్మల్, అక్షిత ప్రతినిధి :**

సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) తమ ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం అన్నారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నిక విధుల్లో పాల్గొనబోయే సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ అయేషా మస్రత్ ఖానం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వహించబోయే అధికారులకు ముందుగానే సమాచారం అందించామని అన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్ ఓటు విధానాన్ని వినియోగించుకొని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. శిక్షకులు అందించిన సమాచారాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ, ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని వివరించారు.



**పంచాయితీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

పంచాయతీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సూక్ష్మ పరిశీలకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా, ఎన్నికకు ముందు, ఎన్నిక సమయంలో, ఎన్నిక తర్వాత, ఓట్ల లెక్కింపు సమయంలో అనుసరించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు.సమయానుసారం ఓటింగ్ నమోదు వివరాలను పైఅధికారులకు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. మైక్రో అబ్జర్వర్లకు అందించిన కరదీపికలను అనుసరించాలని చెప్పారు. ఎటువంటి సందేహాలు ఉన్న పై అధికారులను సంప్రదించాలని సూచించారు. రెండో దశలో భాగంగా మరోసారి సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందిస్తామని అన్నారు. ఎన్నికల నిర్వహణలో నిర్దేశించిన అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. పలువురు శిక్షకులు మైక్రో అబ్జర్వర్లకు తమ ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఎల్డీఎం రామ్ గోపాల్, శిక్షకులు, మైక్రో అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని తిరుమలయపల్లి గ్రామంలో బుధవారం మామునూరు పశు వైద్య కళాశాల ఆధ్వర్యంలో, జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ భాగస్వామ్యంతో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశుసంవర్ధక శాఖ, కారస్ సంస్థలు కీలక సహకారాలు అందించాయి. ఈ శిబిరంలో 40 ఆవులు, 75 గేదలు, 105 మేకలు , గొర్రెలు, 20 కోళ్లకు నట్టల నివారణ మందులు, గర్భ నిర్ధారణ పరీక్షలు అవసరమైన మందులు ఉచితంగా నిర్వహించారు. గేదెలలో రిల ఆపరేషన్లు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ అధిక పాల దిగుబడి కోసం పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులపై రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ శృతి, డాక్టర్ సాగిరాజు, డాక్టర్ జ్యోతి, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎస్ వంశీకృష్ణ, డాక్టర్ రాజశ్రీ తోపాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, పశు వైద్య సిబ్బంది, గోపాలమిత్రులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ మధ్యలో అక్రమ వైన్‌షాప్ నిర్మాణం

**అనుమతులు లేకుండా నిర్మాణం**

**స్థానిక వాసుల ఆందోళన..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

కొండాపూర్ రాజరాజేశ్వరి నగర్‌లో అక్రమంగా సాగుతున్న వైన్‌షాప్ నిర్మాణంపై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కాలనీ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో బగ్గ వైన్స్ వారు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టి జోనింగ్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నారని రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు ఈ నేపథ్యంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర[illegible]డేకు వినతిపత్రం అందజేస్తూ జనసంచారం అధికంగా ఉండే మహిళలు పిల్లలు పెద్దలు ఎప్పటికప్పుడు తిరిగే ఈ ప్రాంతంలో వైన్‌షాప్ ఏర్పాటు చేయడం పూర్తిగా తప్పు అని పేర్కొన్నారు. నిర్మాణం జరుగుతున్న చోట పాఠశాలలు ఇళ్ల సముదాయాలు ఉండటంతో ప్రజల భద్రతకు నేరుగా ముప్పు ఏర్పడుతోందని చెప్పారు భవన నిర్మాణ ప్రమాణాలు భద్రతా నిబంధనలు జోనింగ్ నియమాలు ఏవీ పాటించకుండా పనులు కొనసాగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు బగ్గ వైన్స్‌కు ఈ ప్రాంతంలో వైన్‌షాప్ ఏర్పాటుకు అనుమతులున్నాయా లేదో అధికారులు వెంటనే పరిశీలించాలని కోరారు అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి ఇప్పటివరకు చేసిన నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని స్పష్టం చేశారు అక్రమాలను అడ్డుకోవాల్సిన శాఖలే స్పందించకపోవడంతో కాలనీలో అసంతృప్తి పెరుగుతోంది.

## జర్నలిస్టుల మహా ధర్నాకు బయలు దేరిన జర్నలిస్టులు



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**

నగరంలోని మాసబ్ ట్యాంక్ వద్ద తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు ఉమ్మడి శామీర్ పేట్ మండల జర్నలిస్టులు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాకు శామీర్ పేట్ మండల ప్రింట్ మీడియా కమిటీ అధ్యక్షుడు క్యాతం రవి ఆధ్వర్యంలో శామీర్ పేట్ మండల కేంద్రం నుండి ప్రింట్ మీడియా కమిటీ సభ్యులు బుధవారం బయలుదేరి వెళ్లారు. ధర్నాకు బయలు దేరిన వాటిలో ఉమ్మడి శామీర్ పేట్ మండల ప్రింట్ మీడియా కమిటీ అధ్యక్షుడు క్యాతం రవి, జనరల్ సెక్రెటరీ బత్తుల ప్రభాకర్ యాదవ్, కమిటీ సభ్యులు కృష్ణ గౌడ్, గిరి ప్రసాద్, నర్సింగ్ రావు, వెంకట్ రెడ్డి, బూడిద రవీందర్ గౌడ్, వల్లపు ప్రభాకర్, చిన్న, ఎర్ర శ్రీహరి, బాలకృష్ణ, పెరుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మక్త మహబూబ్‌లో అక్రమ నిర్మాణాలను సీజ్ చేసిన జిహెచ్ఎంసి అధికారులు..




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పేట్ లో 44 సర్వే నెంబర్ లో అనుమతి లేకుండా ఐదు అంతస్తుల అక్రమ నిర్మాణాలను జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసారు, విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే ఆ నిర్మాణాలను తక్షణమే సీజ్ చేయాలని కోరుతూ హైకోర్టు 44 సర్వే నెంబర్లు పై డివిజన్ బెంచ్ ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్ట వద్దని ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ దారులు ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు, ఆరు అంతస్తులు 100 గజాల్లో ఏడు ఫ్లోర్లు కూడా నిర్మిస్తూ నాణ్యత లేని భవనాలను కడుతూ తక్కువ ధరకు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు, కాబట్టి నిర్మాణంలో ఉన్న అక్రమ భవనాలను కూడా సీజ్ చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు. ఇకపై ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలను చేపడితే వారిపై వారిపై కఠిన చర్యలు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు

### తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి

## ఆశయ సాధన కోసం యువత పనిచేయాలి...

**బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి**

**పచ్చిపాల రామకృష్ణ యాదవ్**

**అక్షిత న్యూస్ మునగాల**

కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించిన బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్. బుధవారం నాడు తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ శ్రీకాంతాచారి బలిదానంతోనే తెలంగాణలోని సకలజనులు సమ్మె కట్టి తెలంగాణ సాధించుకున్నారని శ్రీకాంతాచారి ఆశయ సాధన కోసం నేటి తెలంగాణ రాష్ట్రం పాటుపడాలని శ్రీకాంతాచారి విగ్రహాన్ని ట్యాంక్ బండుపై నిర్మించాలని ప్రభుత్వానికి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ విజ్ఞప్తి చేశారు శ్రీకాంతాచారి తెలంగాణ యువతకు ఉద్యోగాలు విద్యార్థులకు న్యాయం జరగాలని ఆత్మ బలిదానం చేసుకున్నాడని ఆయన అన్నారు శ్రీకాంతాచారి



కుటుంబానికి ప్రభుత్వం ఉన్నతమైన పదవి ఇవ్వాలని శ్రీకాంతాచారి వర్ధంతిని ప్రభుత్వమే నిర్వహించి స్పెషల్ హాలిడే గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శ్రీకాంత్ చారి ఆశయ సాధన కోసం నేటి యువత పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు నాగుల పరశురాములు మండల ఎస్సీ సెల్ నాయకులు ఎల్ శీను మైనార్టీ నాయకులు వహీద్ ఏలే శ్రీనివాస్ రెబ్బ హనుమంతరావు రుద్ర రామారావు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు మండల ఎస్సై , సురేష్ రెడ్డి కోదాడ రూరల్ సీఐప్రతాప్ లింగంను సస్పెండ్ చేయాలి

**బోడ సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**అక్షిత న్యూస్ మునగాల**

మండలకేంద్రంలో గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్%డ% ఎం.ఎస్.పి. మండలసమావేశం.. ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన జరిగింది ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్రఉ పాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్రనాయకులు యర్ర వీరాస్వామి మాదిగ,లు పాల్గొని మాట్లాడుతూ.కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ ను చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మరియు కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం గారు ఏ ఫిర్యాదు లేకుండా అకారణంగా అదుపులో తీసుకొని చట్ట విరుద్ధంగా ఐదు రోజులపాటు పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు గురిచేసి అతని చావుకు కారణమయ్యారు. కనుక చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సిఐ గార్ల మీద హత్య కేసు మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని విధుల నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము అలాగే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి కుటుంబానికి న్యాయం చేయాలి

నిందింతులను అరెస్టు చేయకుండా కాపాడే ప్రయత్నం చేస్తే పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేస్తాం నిందింతులకు శిక్షపడే వరకు మరియు కర్ల రాజేష్ కుంటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు అని అన్నారు.

ఈకార్యక్రమం మునగాల మండల ఎంఎస్పి జిల్లాప్రధాన



కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ ఎం.ఎస్.పి.మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ నాయకులు సీనియర్ నాయకులు లంజపల్లి శ్రీను మాదిగ,లంజపల్లి వెంకటేశ్వర్లు, గుడిపాటి కనకయ్య, మోలుగూరి వెంకటేశ్వర్లు, జిల్లెపల్లి కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశువుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:**

నవజాత శిశువుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు యెన్నం అన్న హెల్త్ కిట్ లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన ప్రతి తల్లికి ఈ యెన్నం అన్న హెల్త్ కిట్ పంపిణీ చేయడం జరుగుతుందని,ఇది పూర్తిగా నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. నవజాత శిశువుల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ హెల్త్ కిట్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. "నవజాత శిశువు ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యానికి పునాది అని, శిశువు పొందే ప్రాథమిక సంరక్షణ, పోషకాహారం, శుభ్రత వంటి అంశాల్లో అలస్యముండకూడదని. అందుకే ఈ హెల్త్ కిట్‌ను ప్రసవానంతరం వెంటనే అందించడం ద్వారా ఉపయోగకరమైన సహాయం అందించాలనుకుంటున్నాం" అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవల మెరుగుదలకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రభుత్వ



జనరల్ ఆసుపత్రిలో రోజువారీగా పెరుగుతున్న ప్రసవాల సంఖ్య దృష్ట్యా సిబ్బంది, వైద్య వనరులను మరింతగా బలోపేతం చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర మాట్లాడుతూ, ప్రసవానంతర దశలో తల్లి%-%శిశు ఆరోగ్యం అత్యంత కీలకమని, ఈ కిట్లు ప్రాథమిక సంరక్షణలో తక్షణ సహాయాన్ని అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంద్ర, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మహదేవపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా చల్ల రమ...?

**మహాదేవపూర్, అక్షిత ప్రతినిధి:**



ఎట్టకేలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభయంతో మహాదేవపూర్ పంచాయతీ అధికార పార్టీ సర్పంచి అభ్యర్థి టికెట్ విషయం కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఆశావాహుల అంచనాలను అధిగమించి మంత్రి చల్ల తిరుపతయ్య సతీమణి రమకు ఆశీర్వాదం అందించినట్లు సమాచారం.బుధవారం ధన్వాడలోని మంత్రి స్వగృహంలో మంత్రిని చల్లా దంపతులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మహాదేవపూర్ సర్పంచి ఎన్నికపై మంత్రి చల్లా దంపతులతో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రతిపక్షం నుండి ఎవరు బరిలో నిలుస్తున్నారు...?స్వతంత్ర అభ్యర్థులుగా ఎంతమంది ఉన్నారు...? ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలు ప్రజల్లోకి వెళుతున్నాయా...?అనే విషయాల పై మంత్రి చల్ల దంపతులతో చర్చించినట్లు విశ్వసనీయ సమాచారం.ఈసారి ఎలాగైనా మహాదేవపూర్ సర్పంచి పీఠం తమ ఖాతాలో వేసుకోవాలని ప్రధానంగా దృష్టి సారించినట్లు వీరి చర్చల ద్వారా తెలుస్తుంది.అంతేకాకుండా మహాదేవపూర్ సర్పంచి బరిలో నిలిచేందుకు చల్ల తిరుపతయ్య సతీమణి రమకు అవకాశం కల్పిస్తూ,సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ వేయాలని సూచించినట్లు సమాచారం. మంత్రి అభయం ఇవ్వడంతో చల్ల తిరుపతయ్య సతీమణి రమ నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.నేడో, రేపో నామినేషన్ వేయనున్నారు.

## నామినేషన్ల స్క్రూటినీ పరిశీలించిన కలెక్టర్

**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:**



రెండోవ దశ నామినేషన్ల స్క్రూటిని బుధవారం కోయిలకొండ మండలంలో కోయిలకొండ క్లస్టర్-5 నందు కోయిలకొండ, ఆచార్య పూర్, ఇబ్రహీం నగర్, వీరంపల్లి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటిని కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులను స్క్రూటిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత నామినేషన్ల స్క్రూటిని ఆన్లైన్ పద్ధతిలో చేసే విధానాన్ని పరిశీలించారు అప్లోడింగ్ ఎలా చేస్తారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎం.పి.డి.ఓ కార్యాలయంలో పోలింగ్ సామాగ్రిని పరిశీలించి అధికారులతో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ ఎలా జరుపుతారు అని ఎక్కడ జరుపుతారని అడిగింది పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కు పక్కాగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తర్వాత పోస్టల్ బ్యాలెట్ గురించి ఆరా తీశారు.ఎన్నికల విధుల లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చూడాలని తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక


www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

*సాంకేతిక పరిణితి వృద్ధి. అన్నింటా అదే దిశగా పయనం. మునుపటి కంటే గత కొంత కాలంగా శాస్త్ర సాంకేతికత పరిడవిల్లుతుంది. ప్రతిదీ విస్ఫోటనంగా ముందడుగు. సాంకేతిక పరిణితితో ఎన్నో రంగాల్లో వృద్ధి చేద్దాం. దేశం అన్నింటా విప్లవాత్మక మార్పులతో దూసుకెళ్తున్నాం. ప్రజా యుక్తం ఏది అవసరమో అది అప్ డేట్ అయ్యాం. అన్నింటా ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న దిశగా ఓట్ల లొల్లి యధాతధంగా ఉంది. సాంకేతిక పరిణితితో ఓట్ల నమోదు, తొలగింపు ఇంకా అప్ డేట్ కు నోచుకోవడం లేదు. ఓట్ల నమోదు తొలగింపుపై ఎప్పుడూ సమస్యల తిష్టగానే ఉంది. అధికార, ప్రతిపక్షాల నడుమ లొల్లి నిరవధికంగానే ఉ ంటుంది.పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి.*

# ఓట్ల లొల్లి ఇంకెన్నాళ్ళు?



సాంకేతిక పరిణితి వృద్ధి. అన్నింటా అదే దిశగా పయనం. మునుపటి కంటే గత కొంత కాలంగా శాస్త్ర సాంకేతికత పరిడవిల్లుతుంది. ప్రతిదీ విస్ఫోటనంగా ముందడుగు. సాంకేతిక పరిణితితో ఎన్నో రంగాల్లో వృద్ధి చేద్దాం. దేశం అన్నింటా విప్లవాత్మక మార్పులతో దూసుకెళ్తున్నాం. ప్రజా యుక్తం ఏది అవసరమో అది అప్ డేట్ అయ్యాం. అన్నింటా ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న దిశగా ఓట్ల లొల్లి యధాతధంగా ఉంది. సాంకేతిక పరిణితితో ఓట్ల నమోదు, తొలగింపు ఇంకా అప్ డేట్ కు నోచుకోవడం లేదు. ఓట్ల నమోదు తొలగింపుపై ఎప్పుడూ సమస్యల తిష్టగానే ఉంది. అధికార, ప్రతిపక్షాల నడుమ లొల్లి నిరవధికంగానే ఉంటుంది.పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పుడే ఎన్నికల సంస్కరణల చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి. విపక్షాల సూచనలను పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి. ఎస్సీల్లో క్రిలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభ ముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు పక్రియను సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ పక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2 కోట్ల ఆధార్ కార్డుల నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కానీ ఓటు విషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి పక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టించేందుకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002–2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు.

వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలజీ నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి. అంతేగాక గందరగోళానికి దారితీసేలా చర్యలు ఉ ండరాదు. ఈ క్రమంలో కేంద్రం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఓటరు నమోదు అన్నది వ్యవస్థీకృతం కావాలి. పక్కాగా ఓటు నమోదు సాగాలి. ఎన్నికల సంస్కరణలపై చర్చలో ఇలాంటి అంశాలను అన్నింటినీ చర్చించాలి. విపక్షాల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పక్కా ఓటు నమోదు వ్యవహారం ఉండాలి. లోటుపాట్లను చర్చించి సమగ్ర విధానంతో ముందుకు సాగేలా సవరణలకు వెనకాడరాదు. ఎన్నికల సంస్కరణల చేపట్టి ఓటర్ల నమోదు, తొలగింపు పారదర్శకంగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రాథమిక పాఠశాలలో వికలాంగుల దినోత్సవం




**నాగార్జునసాగర్ - అక్షిత ప్రతినిధి:**

నాగార్జునసాగర్ హిల్ కాలనీ పిఎంశ్రీ (ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు పాటల పోటీలు మరియు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మరియు వికలాంగుల పట్ల మనకు ఉండాల్సిన బాధ్యతలు అదేవిధంగా వికలాంగులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలు వారిపట్ల సమాజానికి ఉండవలసిన బాధ్యతలు, హక్కులు మొదలైన వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వికలాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాలు గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామరాజు వెంకటరమణ మరియు ఉ పాధ్యాయులు సతీష్ కుమార్, వెంకన్న ,ప్రసాదరావు ,రేణుక, సంధ్య, విజయ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థులకు బహుమతులు మరియు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.

## బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**దేవరకద్ర, అక్షిత ప్రతినిధి :**

కొత్తకోట మండలం అమడబాకుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు జయన్న, శ్రీరామ్, తిరుపతయ్య, బిసన్న, నరసింహ, కృష్ణయ్య, మునేష్, నాగరాజు, శ్రీనివాసులు, రాము, నాగరాజు మరియు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జియంఆర్ అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అమడబాకుల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గౌనికాడి పద్మమ్మ వారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.లి

## శామీర్ పేట్ చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**



ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన బుధవారం శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది. శామీర్ పేట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శామీర్ పేట్ చెరువులో శవం తెలియదుతున్నట్లు సమాచారం వచ్చిందని, సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో వ్యక్తి మృతదేహాన్ని వెలికి తీశామన్నారు. మృతి చెందిన వ్యక్తి చెరువులో పడి సుమారు 3 నుండి 5 రోజులు అయుండొచ్చని, గుర్తు పట్టలేని విధంగా ఉందని తెలిపారు. మృతుడి కుడి చేతిపై పచ్చబొట్టు, మణికట్టు కి నల్ల దారం ఉ ందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి కి తరలించామని చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని శామీర్ పేట్ పోలీసులు తెలిపారు.

# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసిన బీజేపీ నాయకులు

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:**



హిందూ మతాన్ని అవహేళన చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ నాయకులు ఖండించారు. హిందూ దేవుళ్ళపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసన గా బుధవారం మేడ్చల్ పట్టణం లోని జాతీయ రహదారిపై రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ హిందూ దేవుళ్లపై అనుచిత పదజాలం ఉపయోగించడం, పెళ్లికానోళ్లకు హనుమంతుడిని, మందు తాగే వారికి మరో దేవుడిని ఉదాహరణగా చూపించడం వంటి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నమని పేర్కొన్నారు. రాజకీయ లాభాల కోసం, ఓటు బ్యాంకు కోసం దేవుళ్లను ఆటబొమ్మలా తీసుకుంటున్న రేవంత్ రెడ్డి వైఖరిని ప్రజలు సహించరని హెచ్చరించారు. హిందువులం తా ఒకే ఆత్మవిశ్వాసంతో నిలబడి ఇలాంటి దూషణలను ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొంటూ, హిందూ దేవుళ్లను అవమానించే ప్రయత్నాలు ఇకపై ఎంతస్థాయిలో ఉన్నా సహించబోమని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్, ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, వంశీ విజయ్, సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, మురళి గుప్తా, సి.ఎచ్. శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు రాగం అర్జున్, జిల్లా నాయకులు లవంగ శ్రీకాంత్, రాఘవ రెడ్డి, వంశీధర్ రెడ్డి, మున్సిపల్ నాయకులు మైసరి రాజు, సర్వేశ్వర్ రెడ్డి, సాయికుమార్, మహిళ నాయకులు కృష్ణప్రియ మల్లారెడ్డి, అనిత, నరేందర్, ఈశ్వర్, వెంకటేష్, గౌలికర్ మహేష్, జాకట బాబు రాజ్, ఎన్. శ్రీనివాస్ గౌడ్, మహేంద్ర, మహేష్, నికిల్ తదితరులు పాల్గొన్నారు.

### గుండ్లపోచంపల్లిలో సీఎం దిష్టిబొమ్మ దహనం

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బిజెపి నాయకులు దహణం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ అవహేళన చేస్తూ మాట్లాడిన మాటలకు హిందువులంతా ఏకమావాల్సిన సమయం అసణమైంది అని అన్నారు. హిందూ దేవుల జోలికివస్తే ఊరుకునేది లేదు అని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. పెళ్లికానోలకు హనుమంతుడు, మందుతాగేటోలకు ఇంకో దేవుడని ఇంత అహంకార పూరితమైన మాటలు మానుకోవాలి అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయలు మానుకోవాలని, కేవలం రాహుల్ ఖాన్ మెప్పు కొరకు రేవంత్ ఎంత శ్రమించిన పోయే కాలం దగ్గర్లోనే ఉందని అయన అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ, సభ్యులు మహబూనగర్ జిల్లా ఇంచార్జ్ రంజిత్ మోహన్, జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ అమరం సరస్వతి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ జైతువాలా కిషన్, ప్రధాన కార్యదర్శులు కృష్ణ, చింతలపూ డి రామారావు, బిజెపి నాయకులు చెంచల సురేష్ ముదిరాజ్, సుంకు నవీన్, అభిలాష్, అరుణ్, వినోద్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు ముగిసిన నామినేషన్ల గడువు

**భానురు గ్రామంలో నుండి సర్పంచ్ బరిలో 2 వార్డు సభ్యులు 36**

**క్యాసారం సర్పంచ్ బరిలో 5 వార్డు సభ్యులు 33**

**నందిగామ సర్పంచ్ అభ్యర్థులు 5 వార్డు సభ్యులు 39**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:**



తెలంగాణ స్థానిక ఎన్నికలకు తొలి విడత నామినేషన్ల గడువు ముగిసింది.రాష్ట్రంలో 2019 జనవరిలో పంచాయతీ ఎన్నికలను నిర్వహించారు. వాటికి 2024 సంవత్సరం జనవరిలో పదవీకాలం పూర్తి అయింది.ఫిబ్రవరి నుంచి ప్రత్యేకాధికారులకు పాలన బాధ్యతలు అప్పగించారు. పోలింగ్ రోజే ఓట్ల లెక్కింపు.. పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో డిసెంబర్ 11 14 17 ఎన్నికల సంఘం నవంబర్ 25న షెడ్యూల్ విడుదల చేసింది. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్,అదే రోజు 2 రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడితోపాటు ఉప సర్పంచ్ ఎన్నికకు సైతం నిర్వహిస్తారని సహాయ ఎన్నికల అధికారి తెలిపారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు 2025 పటాన్‌చెరు మండలానికి సంబంధించిన నామినేషన్ ఉపసంహరణ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా గ్రామాల వారీగా... భానురు సర్పంచ్ అభ్యర్థులు 2,వార్డు సభ్యులు 36...క్యాసారం సర్పంచ్ అభ్యర్థులు 5, వార్డు సభ్యులు 33... నందిగామ సర్పంచ్ అభ్యర్థులు 5,వార్డు సభ్యులు 39 మంది ఎన్నికల బరిలో కొనసాగుతారని సహాయ ఎన్నికల అధికారి ఎంపీడీవో పటాన్‌చెరు యాదగిరి,జిల్లా సహాయ ఎన్నికల అధికారి తహశీల్దార్ రంగారావు తెలిపారు.క్యాసారం,నందిగామ,భానురు రిటర్నింగ్ అధికారులు షరీఫ్ మియా,వెంకటేశ్వర్లు,సుధారాణి, మండల పంచాయతీ అధికారి హరిశంకర్ గౌడ్ పర్యవేక్షణలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భానురు సి ఐ వినయ్ కృష్ణ,ఇన్స్పెక్టర్ బందోబస్తులో పాల్గొన్నారు

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**దివ్యాంగుల పట్ల గౌరవం అవసరం**

**దివ్యాంగుల ప్రతిభకు ప్రోత్సాహం**

**ఆటల పోటీల్లో బహుమతుల ప్రధానం**

**సమానత్వంపై అవగాహన పిలుపు**

**నాగారం అక్షిత న్యూస్ :**



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో అవగాహన, ప్రేరణ సందేశాలతో కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల విద్యాశాఖ అధికారి వాసం ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సమానత్వంపై ప్రజల్లో చైతన్యం పెంపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు దివ్యాంగుల పట్ల ప్రేమ, దయ, గౌరవభావంతో మెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. దివ్యాంగులు సవాళ్లను జయిస్తూ ముందుకు సాగేందుకు ప్రోత్సాహం, అవకాశం, సహాయం అందే విధంగా మనమంతా బాధ్యత వహించాలని సూచించారు. వికలాంగుల సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వికలాంగులు సాధారణ జీవన విధానంలో భాగమై అన్ని హక్కులు పొందేలా వారి ప్రతిభ ప్రకాశించేలా సమాజం కలిసి పనిచేయాలని అన్నారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, తల్లిదండ్రులు, స్థానిక సంస్థలు వికలాంగుల ఎదుగుదలకు ఆసరా అందించాలన్నారు. అనంతరం విద్యార్థుల కోసం నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వీరేష్, విజయనగర్ కాలనీ ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, సిడబ్ల్యూఎస్ఎన్ ప్రత్యేక ఉపాధ్యాయురాలు మీనా, మండల ఐఈఆర్పి భాష, ఉపాధ్యాయులు భాస్కర్, రమేష్, సిఆర్పి హరి ప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సెంచరీలతో కదం తొక్కిన

# విరాట్, గైక్వాడ్..

**రాయ్‌పూర్:** రాయ్‌పూర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో టీమిండియా బ్యాట్స్‌మెన్ రాణించారు. ముఖ్యంగా రుతురాజ్ గైక్వాడ్, కింగ్ కోహ్లీ సెంచరీలతో కదం దొక్కగా.. చివరలో కెప్టెన్ కేఎల్ రాహుల్ సైతం ధాటిగా బ్యాంటింగ్ చేయడంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికాకు 359 పరుగుల టార్గెట్‌ను విధించింది. టాస్ గెలిచిన భారత జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన భారత్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు 40 పరుగులు జోడించిన తర్వాత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ (14) అవుట్ అయ్యాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే మరో ఓపెనర్ జైస్వాల్ (22) సైతం పెవిలియన్‌కు చేరుకున్నాడు. విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ జోడీ స్కోర్‌ను పరుగులెత్తించారు. రుతురాజ్ గైక్వాడ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. మరో వికెట్ పడగకుండా జాగ్రత్త పడుతూ పరుగుల వరద పారించారు.

ఈ క్రమంలోనే రుతురాజ్ కేవలం 77 బంతుల్లోనే కెరీర్‌లో రెండో సెంచరీని నమోదు చేశాడు. 82 బంతుల్లో 12 ఫోర్లు, రెండు సిక్సర్ల సహాయంతో 105 పరుగులు చేశాడు.





మరో ఎండ్‌లో విరాట్ సైతం అద్భుత ఫామ్‌ను కొనసాగించాడు. రాంచీ వన్డేలో సెంచరీతో కదం తొక్కిన విరాట్.. అదే ఫామ్‌తో రాయ్‌పూర్ వన్డేలో చెలరేగాడు. ఈ క్రమంలో వన్డేలో కింగ్ కోహ్లీ 93 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్సర్ల సహాయంతో 102 పరుగులు చేశాడు. రుతురాజ్-విరాట్ జోడీ మూడో వికెట్‌కు అజేయంగా 156 బంతుల్లో 195 పరుగులు చేశాడు. ఇక చివరలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ కేఎల్ రాహుల్ సైతం ధాటిగా బ్యాటింగ్ చేశాడు. దాంతో టీమిండియా భారీ స్కోర్‌ను చేయగలిగింది. కేఎల్ రాహుల్ 43 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్ల సహాయంతో 66 పరుగులతో అజేయంగా నిలిచాడు. కేఎల్ రాహుల్‌కు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా (24) సహకారం అందించాడు. దాంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 358 పరుగుల భారీ స్కోర్ చేయగలిగింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్‌కు రెండు, బర్గర్, ఎన్గిడికి చెరో వికెట్ దక్కింది. ఇక వన్డేల్లో దక్షిణాఫ్రికాపై భారత్‌కు ఇది రెండో భారీ స్కోర్. 2010లో గ్వాలియర్ వన్డేలో మూడు వికెట్ల నష్టానికి 401 పరుగులు చేసింది.

## మరో మైలురాయి దాటిన రోహిత్ శర్మ

**రాయ్‌పూర్:** బ్యాటర్ రోహిత్ శర్మ ఖాతాలో అరుదైన రికార్డు చేరింది. స్వదేశీ పిచ్‌లపై అంతర్జాతీయ మ్యాచుల్లో 9 వేల పరుగులు స్కోరు చేసిన బ్యాటర్‌గా ఘనత సాధించాడు. ఆ మైలురాయి అందుకున్న నాలుగవ ఇండియన్ బ్యాటర్ అయ్యాడతను. రాయ్‌పూర్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో ఆ మైలురాయి చేరుకున్నాడు. ఆ మ్యాచ్‌లో 8 బంతుల్లో 14 రన్స్ చేసి రోహిత్ శర్మ ఔటయ్యాడు. అయితే అన్ని ఫార్మాట్లలో కలిసి స్వదేశీ పిచ్‌పై అంతర్జాతీయ మ్యాచుల్లో 9వేల రన్స్ చేసిన క్రికెటర్లలో రాహుల్ ద్రావిడ్‌ను రోహిత్ శర్మ దాటేశాడు.

అంతర్జాతీయ క్రికెట్ మ్యాచుల్లో ద్రావిడ్ 9004 రన్స్ చేయగా, ఇవాళ ఆ మైలురాయిని అధిగమిస్తూ రోహిత్ శర్మ 9005 రన్స్ చేశాడు. ఆ లిస్టులో సచిన్ టెండూల్కర్ టాప్‌లో ఉన్నాడు. అతను స్వదేశీ పిచ్‌లపై 14192 రన్స్ చేశాడు. రెండో స్థానంలో ఉన్న విరాట్ కోహ్లీ 12373 రన్స్ స్కోరు చేశాడు. 7796 రన్స్ చేసిన సెహ్వాగ్ అయిదో స్థానంలో ఉన్నాడు.

మరో వైపు తాజా సమాచారం ప్రకారం రెండో వన్డేలో ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్న



ఇండియా 15 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 96 రన్స్ చేసింది. ప్రస్తుతం గైక్వాడ్, కోహ్లీ క్రీజ్‌లో ఉన్నారు. జైస్వాల్, రోహిత్ ఔటయ్యారు.

### కోహ్లీ, రోహిత్ 2027 వరల్డ్‌కప్‌లో

## ఆడకపోతే సంతోషిస్తా

**రహ్మానుల్లా గుర్బాజ్**

**వారిద్దరూ లేకపోతే ప్రత్యర్థులకు గెలిచే అవకాశాలు మెరుగవుతాయన్న గుర్బాజ్**

**ఫామ్ కోల్పోయినప్పుడు విరాట్ కోహ్లీ సలహాలు తీసుకుంటానని వెల్లడి**

**ఇటీవల కోహ్లీ సలహాతోనే మరుసటి మ్యాచ్‌లో 90 పరుగులు చేశానన్న ఆఫ్ఘన్ వికెట్ కీపర్**

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడకపోతేనే బాగుంటుందని ఆఫ్ఘనిస్థాన్ వికెట్ కీపర్ రహ్మానుల్లా గుర్బాజ్ సరదాగా వ్యాఖ్యానించాడు. వారిద్దరూ జట్టులో లేకపోతే ప్రత్యర్థి జట్లకు గెలిచే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని, అందుకే ఓ ఆఫ్ఘన్ ఆటగాడిగా తాను సంతోషిస్తానని అన్నాడు. కోహ్లీ, రోహిత్‌లను లెజెండ్స్‌గా అభివర్ణించిన గుర్బాజ్, వారిద్దరూ లేకుండా జట్టును ఊహించడం కష్టమని పేర్కొన్నాడు.

ఐఎల్‌టీ20 టోర్నీ ప్రారంభానికి ముందు 'ఇండియా టుడే'తో ప్రత్యేకంగా మాట్లాడిన



గుర్బాజ్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఈ సందర్భంగా విరాట్, కోహ్లీతో తనకున్న అనుబంధాన్ని బయటపెట్టాడు. "నేను ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నప్పుడు లేదా ఏదైనా సలహా కావాలనుకున్నప్పుడు విరాట్ భాయ్‌కు ఫోన్ చేస్తాను. ఇటీవల నేను సరిగా పరుగులు చేయలేక ఇబ్బంది పడ్డాను. అప్పుడు ఆయనకు ఫోన్ చేసి మాట్లాడాను. ఆయన సలహా తీసుకున్న మరుసటి మ్యాచ్‌లోనే నేను 90కి పైగా పరుగులు చేశాను" అని వెల్లడించాడు.

కోహ్లీ ఇచ్చే సలహా చాలా సింపుల్‌గా ఉంటుందని గుర్బాజ్ తెలిపాడు. "ఆటను ఎక్కువగా సంక్లిష్టం చేసుకోవద్దు, కష్టపడి ఆడుతూ ఆస్వాదించు అని ఆయన చెబుతారు. గత మూడేళ్లుగా నాకు ఎప్పుడు అవసరమైనా ఆయన అందుబాటులో ఉంటూ సహాయం చేస్తున్నారు" అని కోహ్లీపై ప్రశంసలు కురిపించాడు.




# బిజినెస్ Business

## రూపాయి పతనంపై

# ఆందోళన లేదు

**సీఈఏ అనంత నాగేశ్వరన్ కీలక వ్యాఖ్యలు**

**తొలిసారి 90 మార్కును దాటిన రూపాయి విలువ**

**ప్రభుత్వం ఆందోళన చెందడం లేదని వ్యాఖ్య**

**వచ్చే సంవత్సరం పరిస్థితి మెరుగవుతుందని ఆశాభావం**

**న్యూఢిల్లీ:** భారత కరెన్సీ రూపాయి కొద్దికాలంగా తీవ్రంగా పతనమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు (సీఈఏ) వి. అనంత నాగేశ్వరన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వచ్చే ఏడాది పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన అన్నారు. డాలర్ మారకంతో రూపాయి విలువ తొలిసారిగా 90 మార్కును దాటి కనిష్ఠ స్థాయికి చేరిన విషయం తెలిసిందే.

రూపాయి విలువ 90 రూపాయల మార్కును దాటినప్పటికీ ప్రభుత్వం ఆందోళన చెందడం లేదని, దీనివల్ల ద్రవ్యోల్బణం లేదా ఎగుమతులపై ఎలాంటి ప్రభావం ఉండదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే సంవత్సరం పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ యొక్క ఎడ్జ్ సమ్మిట్ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



రూపాయి విలువ బుధవారం ఇంట్రాడేలో 90.30 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఇది మంగళవారం ముగింపుతో పోలిస్తే 34 శాతం క్షీణతను సూచిస్తుంది. ఎఫ్ఐఐ అమ్మకాలు, డాలర్‌కు కొనుగోళ్ల మద్దతు వంటి కారణాల వల్ల రూపాయి పతనం అవుతోందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కాగా, రూపాయి పతనం విషయంలో విపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి.

## సంచార్ సాథీ

# యాప్‌పై వివాదం..

**యూజర్ల నుంచి భారీ రెస్పాన్స్..**

**న్యూఢిల్లీ:** సైబర్ సెక్యూరిటీ కోసం ప్రభుత్వం రూపొందించిన సంచార్ సాథీ యాప్ ప్రస్తుతం వార్తల్లో నిలుస్తోంది. మొబైల్ ఫోన్లలో తప్పనిసరిగా ముందస్తుగా ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయాలని మొబైల్ కంపెనీలను ఆదేశించింది. అయితే, ఈ నిర్ణయంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే ఈ యాప్‌ను పెద్ద ఎత్తున డౌన్‌లోడ్ చేసుకుంటుండడం విశేషం. టెలికమ్యూనికేషన్స్ శాఖ వర్గాల సమాచారం ప్రకారం.. మంగళవారం ఒకేరోజు దాదాపు 6లక్షల మంది ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. సాధారణ రోజుల్లో దాదాపు 60వేల మంది వరకు ఈ యాప్‌ని ఇన్‌స్టాల్ చేసేవారు. అంటే ఒకే రోజు పదిరెట్ల డౌన్‌లోడ్స్ పెరిగాయి. అధికారిక డేటా ప్రకారం.. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడానికి ముందు 15 మిలియన్ల మంది ఇప్పటికే సంచార్ సాథీ యాప్‌ను డౌన్‌లోడ్ చేశారు. నవంబర్ 28న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. అన్ని మొబైల్ కంపెనీలను ఫోన్లలో యాప్‌ను ప్రీ ఇన్‌స్టాల్ చేయాలని ఆదేశించింది. భారత్‌లోని అన్ని ఫోన్ కంపెనీలు తమ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను ముందే ఇన్‌స్టాల్ చేయాలని.. పాత డివైజెస్‌లో కూడా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా యాప్‌ను ఇన్‌స్టాల్ చేయాలని ఆదేశించింది. ఆయా కంపెనీలు ఫోన్‌లను తొలిసారి ఆన్ చేసిన సమయంలో యాప్ వినియోగదారులకు కనిపించేలా చూడాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అయితే, కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులు వ్యక్తిగత గోప్యతకు సంబంధించి తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కేంద్రం నిర్ణయాన్ని విపక్షాలు తీవ్రంగా




వ్యతిరేకించాయి. దేశ పౌరులపై నిఘా పెట్టేందుకే ఈ యాప్ తీసుకువస్తుందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ప్రజల స్వేచ్ఛకు భంగమని పేర్కొంది. యాప్ విషయంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్రం వెనక్కి తగ్గింది. మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్ ప్రీఇన్‌స్టాలేషన్ తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అయితే, సంచార్ సాథి యాప్‌ను మొదట 2023లో పోర్టల్‌గా ప్రారంభించారు. స్కామ్ కాల్ గురించి తెలిపేందుకు.. యూజర్ల తమ పేరుపై రిజిస్టర్ అయిన సిమ్‌కార్డులను గుర్తించేందుకు, దొంగతనాలు జరిగినప్పుడు ఫోన్లను డీయాక్టివేట్ చేసేందుకు దీన్ని తీసుకువచ్చారు. ఇది టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా డీఎన్‌డీ యాప్ తరహాలో ఉంటుంది.

# నాలుగో రోజూ నష్టాలే.. 26వేల దిగువకు నిఫ్టీ

**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి ఫ్లాట్‌గా ముగిశాయి. ఆర్‌బీఐ ఎంపీసీ వేళ మదుపర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ నెల 5న ఆర్‌బీఐ వడ్డీ రేట్లపై ప్రకటన చేయనుంది. దీంతో వరుసగా నాలుగోరోజూ సూచీలకు నష్టాలు తప్పలేదు. ఆఖర్లో కాస్త కొనుగోళ్ల మద్దతు కనిపించినా ప్రయోజనం లేకపోయింది. ఈ క్రమంలోనే నిఫ్టీ మళ్లీ 26వేల మార్కు దిగువన ముగిసింది.

సెన్సెక్స్ ఉదయం 85,150.64 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,138.27) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84,763.64 - 85,269.68



మధ్య ఓ మోస్తరు శ్రేణిలోనే కదలాడింది. చివరికి 31.46 పాయింట్ల నష్టంతో 85,106.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 46.20 పాయింట్ల నష్టంతో 25,986 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.21గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ, ఎస్‌బీఐ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63.21 డాలర్లు, బంగారం ఔన్సు 4202 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఎన్నికల విధులను పక్కాగా చేపట్టాలి

**గుత్పలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ**

**కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**



**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మాక్లూర్ మండలం గుత్ప గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ ఫారంలు, రిజిస్టర్లను పరిశీలించారు. మొదటి రోజు సర్పంచ్, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్ల వివరాలను వెంటవెంటనే రోజు వారీగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది, పనితీరును పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

**బిజెపి జిల్లా మోర్చా నాయకురాలు మహేష్కర్ పావని**



**అందోల్, అక్షిత న్యూస్:**

దేవుళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ శ్రేణులు భగ్గుమన్నారు. సంగారెడ్డి జిల్లా జోగిపేటలో బిజెపి జిల్లా మోర్చా నాయకురాలు ఆధ్వర్యంలో ప్రధాన రహదారీపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేసి బీజేపీ నేతలు నిరసన తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాల్సిన రేవంత్ రెడ్డి హిందువు అయి ఉండి ముఖ్యమంత్రి స్థాయిలో హిందూ దేవాతా మూర్తులపై కించపరిచే వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలు ఖండిస్తున్నామని వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు తప్పవని బిజెపి నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భూమయ్య, మహేష్కర్ సుమన్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోరంచ స్వతంత్ర్య సర్పంచ్ అభ్యర్థిగా సిందోల్ సంగారెడ్డి నామినేషన్ దాఖలు

**నారాయణఖేడ్, అక్షిత ప్రతినిధి:**



గ్రామానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉ న్నానని సంగారెడ్డి జిల్లా మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామానికి చెందిన యువ నాయకుడు సిందోల్ సంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బోరంచ గ్రామానికి సర్పంచ్ ఎన్నికల్లో స్వాతంత్ర్య అభ్యర్థి పోటీ చేయడం సంతోషంగా ఉందని, గ్రామానికి సేవ చేయడానికి నాకు ప్రజలు అవకాశం కల్పిస్తారని భావిస్తూ, గ్రామ స్వాతంత్ర్య అభ్యర్థి సర్పంచ్ గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉ న్నానని,గ్రామ ప్రజల ఆశీర్వాదంతో బుధవారం నాడు స్వతంత్ర్య అభ్యర్థి సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. గ్రామ అభి వృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ అందరితో కలిసి, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తెచ్చే విధంగా సాయశక్తుల కృషి చేస్తానని అంద రూ నాపై దయవుంచి నాకు గ్రామ ప్రజలు, పెద్దలు, యువత అందరూ మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపియ్యలని వారు కోరారు.

## నామినేషన్ల ఉపసంహరణ ప్రశాంతంగా ముగిసింది

**మండలంలో 48 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో**

**50 మంది సర్పంచ్ అభ్యర్థులు ఉపసంహరణ**

**పేరబోయినగూడెం ఈటూరు లో 4 వార్డులు ఏకగ్రీవం**

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. భీమ్ సింగ్**

**నాగారం అక్షిత న్యూస్ :**



మండల పరిధిలోని 14 గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ప్రజాస్వామ్య పద్ధతుల్లో పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అభ్యర్థులు, గ్రామస్తులు సహకరించడం అభినందనీయం. గ్రామాల అభివృద్ధికి ఈ ఎన్నికలు కీలకం కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలి. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. భీమ్ సింగ్ మాట్లాడుతూ మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీలకు మొత్తం 98 మంది సర్పంచి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసుకోగా, విత్ డ్రా చివరి రోజున 50 మంది నామినేషన్లు వెనక్కి తీసుకున్నారని తెలిపారు. దీంతో 48 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో కొనసాగుతున్నారని అన్నారు. అదేవిధంగా వార్డు మెంబర్ స్థానాలకు 371 మంది పోటీకి నిలిచిన అభ్యర్థుల్లో 57 మంది విత్ డ్రా చేసుకోవడం వల్ల 314 మంది పోటీలో నిలిచారని తెలిపారు. మండల పరిధిలో పేరబోయినగూడెం గ్రామంలోని 3 వార్డులు, ఈటూరు గ్రామంలోని 1 వార్డు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని తెలిపారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లాలోని వెల్ఫేర్ హాస్టల్స్, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీవీబీల్లో) ఏర్పాటు చేసిన ప్రత్యేక కంప్లైంట్ బాక్స్లకు అందిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్లో సంబంధిత శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు భాగ్యలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్, , జి సి డి ఓ ఫ్లోరెన్స్, ఆర్ సి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల భవితకు తొలి అడుగు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**త్రిపురారం, అక్షిత న్యూస్ :**



ప్రాథమిక స్థాయి విద్య పిల్లల భవిష్యత్తుకు మొదటి అడుగు అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం ఆమె త్రిపురారం మండల కేంద్రంలో మినీ గురుకులం గిరిజన బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

విద్యార్థుల తరగతి గదులు, మధ్యాహ్న భోజనం, హాస్టల్ సౌకర్యాలు పరిశీలించి బాలికలకు అందిస్తున్న సేవలపై ఉ పాధ్యాయులతో చర్చించారు. స్కూల్ బిల్డింగు రెండు నెలల్లో పూర్తి చేయాలని అన్నారు. బాలికల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో మాట్లాడుతూ పేరు,ఇష్టమైన సబ్జెక్టు లు అడిగారు. బోర్డు మీద ఇష్టమైన సబ్జెక్టు పేరు రాయమన్నారు.



బాలికలతో మాట్లాడుతూ వారికి నచ్చిన సబ్జెక్టులలో ప్రశ్నలు అడుగుతూ జవాబులు రాబట్టి వారికి చాక్లెట్స్ పంపిణీ చేశారు.

విద్యార్థులకు చదువు, ఆటలు ఆరోగ్యం ,పరిశుభ్రత, క్రమశిక్షణ అంశాలను విద్యార్థిలకు తెలియజేశారు .విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, టీచర్లకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు .పాఠశాలలో గోడలపై ఉన్న నీతి వాక్యాలు పరిశీలించారు.

ఆడబిడ్డ చదువు ఇంటికి వెలుగని,బాలికలకు ప్రేమ, శ్రద్ధతో నాణ్యమైన విద్య అందించాలన్నారు.పిల్లల్లో పఠన, లేఖన నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. పాఠశాలకు అవసరమైన చిన్నపాటి మరమ్మతులను, సదుపాయలకు తక్షణ చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈఓ రవికుమార్ ,పాఠశాల ప్రిన్సిపల్ భారతి ,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .

## చెన్నారం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**స్వతంత్ర అభ్యర్థి అంతోటి ఉష**

**విద్య వైద్యం ఉపాధి అవకాశాలను కల్పిస్తా**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

చెన్నారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీ లేకుండా కృషి చేస్తానని ఆర్ఎంపీ వైద్యురాలు స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిని అంతోటి ఉష అన్నారు.నేలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా మంగళవారం ఆమె మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని తెలిపారు.ప్రధానంగా విద్య,వైద్యం పై దృష్టి సారించడమే కాకుండా ఉపాధి మార్గాలను కూడా కల్పిస్తానని చెప్పారు. గ్రామంలోని ఒకటి నుండి పదో తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ కేంద్రాన్ని చేసి గురుకుల నవోదయ సైనిక్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణను అందిస్తానని హామీ ఇచ్చారు.స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్



పాఠశాలకి ధీటుగా ఇంగ్లీష్ మీడియం విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.వైద్య వృత్తిలో కొనసాగుతూ అనేక మంది నిరుపేదలకు ఉచితంగా వైద్యం చేశానన్నారు.కరోనా విపత్తు సమయంలో గ్రామంలోని అనేక మంది కరోనా బారిన పడి ఇబ్బంది పడుతుంటే ఎవరు పట్టించుకోక పోతే ధైర్యంగా తను ముందుకు వచ్చి వైద్య సేవలు అందించానని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని కాపాడేందుకు గ్రామంలో పారిశు ధ్య కార్యక్రమాలను చేపడుతానని భరోసా ఇచ్చారు.తన సేవలను గుర్తించి గ్రామస్తులు సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## సజావుగా ఎన్నికల ప్రక్రియ

**ఎన్నికలకు పటిష్ట బందోబస్తు**

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని ఆర్మూర్ డివిజన్ పరిధిలో 3వ విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావడం జరిగింది. ఈసందర్భంగానిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్. అధికారి ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవింద్ పేట్ గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాలను పర్యవేక్షించడం జరిగింది. అక్కడ ఎన్నికల సందర్భంగా తీసుకుంటున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు.

ఈ సదర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఆరోపణలకు, అవాంఛనీయ ఘటనలకు,ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేస్తు, పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల వాటి ప్రకారం పటిష్టమైన బందోబస్తులు నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ సిబ్బందికి నామినేషన్ సెంటర్ దగ్గరలో 100 మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ఎస్.ఎస్.టి ఎఫ్.ఎస్.టి ల ప్రకారం అన్ని మండలాల యందు, పర్యవేక్షించడం జరుతున్నాయని, సమస్యాత్మకమైనని, అతిసమస్యాత్మకమైనవని ఏర్పాటు చేసి వాటి ప్రకారం, బందోబస్తు,ఏర్పాట్లు, పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని




అన్నారు. ప్రజలందరూ ఎల్లప్పుడూ పోలీసు అధికారులకు సహకరించాలని అన్నారు.

ఈ సందర్భంగా ఆర్మూర్ ఎ.సి.పి శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ. సత్యనారాయణ గౌడ్, ఆర్.ఓ.డి. సర్సయ్య ఎ.ఆర్.ఓ శ్రీ శ్రీనివాస్ గౌడ్, సెక్రెటరీ సుఖన్య. ప్రిన్సిపాల్ శ్రీమతి ఇందిరా, సిబ్బంది,పాల్గొన్నారు.

## న్యాయం జరుగుతుందని ప్రజల్లో భరోసా కలిగించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే న్యాయం జరుగుతుందని ప్రజల్లో భరోసా కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ ప్రాంగణాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ప్రారంభించారు. బుధవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖకు గౌరవమర్యాదలు తీసుకవచ్చే విధంగా అధికారులు, సిబ్బంది వ్యవహరించాలని, రౌడీ షీటర్ల పట్ల మేతక ధోరణితో వ్యవహరించవద్దని. ఫిర్యాదులు వచ్చిన తక్షణమే స్పందించాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని సీపీ అధికారులు, సిబ్బందికి సూచించారు. చివర సీపీ చేతుల మీదుగా




పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి కవిత, ఏ. ఎస్పీ శు భం ప్రకాష్, ఇన్స్ స్పెక్టర్ రమేష్ తో పాటు ఎస్. ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు



**భీంగల్, అక్షిత న్యూస్ :**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భీమగల్ మండలం ముచ్కూర్ ఎక్స్ రోడ్ వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాల తనిఖీలను ముమ్మరం చేసింది. రూ.50 వేల కంటే పైగా నగదు తీసుకెళ్తే రశీదులు తప్పనిసరి అని అధికారులు హెచ్చరించారు.మద్యం అక్రమ రవాణాపై పటిష్ట నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అశ్విన్ బాబు మరియు ఐకెపి సీనియర్ సిసి పురస్తు నరేష్ తెలిపారు.

## మొదటిరోజు నామినేషన్ల పర్వం



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా డిసెంబరు 17న నిర్వహించే సర్పంచ్ ఎన్నికల నామినేషన్లను బుధవారం మండల వ్యాప్తంగా ప్రారంభం కాగా తొలిరోజు నామినేషన్ల పర్వం అంతంత మాత్రంగానే కొనసాగింది. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉ ండగా తొలిరోజు బుధవారం మండల వ్యాప్తంగా సర్పంచ్ పదవికి 23, వార్డు స్థానాలకు 60, మొత్తం కలిపి 73 నామినేషన్లు నమోదయ్యాయి ని చేర్యాల ఎంపీడీవో తెలిపారు.

## కాంగ్రెస్‌ను వీడి తుకారం గులాబీ గూటికి

**50 మంది పెద్ద ఎత్తున చేరిక**



**నారాయణఖేడ్, అక్షిత ప్రతినిధి:**

నారాయణఖేడ్ నియోజకవర్గంలో నాగల్ గిద్ద మండలంలోని ఎర్రబొగుడ గ్రామ మాజీ ఉప సర్పంచ్ తుకారం కాంగ్రెస్ పార్టీని వీడి నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు మాజీ ఉపసర్పంచ్ గణపతి, భావుసింగ్, మహేష్, కాళప్ప, రాజు, నవీన్, రమేష్, మనోవర్, శివాజీ పటేల్ తదితరులు సహా మొత్తం 50 మంది గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చేందర్, మాజీ వార్డు సభ్యులు తుకారం నాయకులు పిరప్ప, రాజు, సంజీవ్, ప్రకాష్, మోహన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్

## అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు ప్రచారం

తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మొహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలకంటే స్పెషల్ సాంగ్‌లపైనే దృష్టి పెడుతుంది. స్పెషల్ సాంగ్‌లతో తన మార్కెట్‌ను తిరిగి పదిలం చేసుకుంటున్న పూజా, త్వరలోనే మళ్లీ స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా కనిపించే అవకాశాలు బలంగా ఉన్నాయని టాక్.

# ఐఎండీబీ పాపులర్ నటులు, దర్శకుల జాబితా

### సైయారా నటులు, దర్శకుడికి తొలిస్థానం

### తెలుగు నుంచి చోటు దక్కించుకోని తెలుగు స్టార్స్




సినిమాలకు సంబంధించి రేటింగ్ పరంగా అత్యంత విశ్వసనీయత కలిగిన ఆన్‌లైన్ వేదికగా పేరున్న ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ఐఎండీబీ ప్రతి ఏడాది సినిమాలతో పాటు తారలకు సంబంధించి వివిధ కేటగిరీలలో ప్రేక్షకాదరణ పొందిన జాబితాను ప్రకటిస్తున్నది. తాజాగా ఈ ఏడాది పాపులర్‌గా నిలిచిన తారల జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలుగు నుంచి ఒక్కరు కూడా చోటు దక్కించుకోకపోవడం విశేషం. సైయారా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న బాలీవుడ్ యువ నటులు ఆహాన్ పాండే, అనిత్ పడ్డా.. వరుసగా మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. మోహిత్ సూరి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌ను అందుకుంది. ఇక కూలీ కామియోతో మెరిసిన ఆమిర్ ఖాన్ ఈ ఏడాది మోస్ట్ పాపులర్ తారల జాబితాలో మూడవ స్థానంలో నిలిచాడు. హోమ్ బౌండ్ సినిమాతో మెప్పించిన ఇషాన్ ఖట్టర్ నాలుగవ స్థానంలో నిలువగా.. బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సినిమాతో అలరించిన నటుడు లక్ష్య ఐదవ స్థానంలో దక్కించుకున్నాడు. రష్మిక మందన్నా ఆరో స్థానంలో నిలువగా.. లోక చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న కళ్యాణి ప్రియదర్శన్ ఏడో స్థానం దక్కించుకుంది. ధడక్ సినిమాలో నటనకు గాను తృప్తి డిమ్రి ఎనిమిదో స్థానంలో నిలువగా.. రుక్మిణి వసంత్ 9వ స్థానం, రిషబ్ శెట్టి 10వ స్థానం దక్కించుకున్నారు. దర్శకుల జాబితాలో ఐఎండీబీ విడుదల చేసిన డేటా ప్రకారం ఈ ఏడాది మోస్ట్ పాపులర్ దర్శకులు ఎవరు అనేది చూసుకుంటే. సైయారాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ ఏడాది మోస్ట్ పాపులర్ దర్శకులలో అగ్ర స్థానంలో నిలిచాడు. బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో ఎంట్రీ ఇచ్చిన షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ ఈ ఏడాది రెండో స్థానంలో నిలిచాడు. కూలీ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న లోకేష్ కనకరాజ్ మూడో స్థానంలో నిలువగా.. నిశాంఛీతో హిట్ అందుకున్న అనురాగ్ కశ్యప్ నాలుగో స్థానంలో, ఎల్ 2 ఎంపురాన్ సినిమాతో హిట్ అందుకున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఐదో స్థానంలో నిలిచారు. ఆమిర్ ఖాన్‌తో సితారే జమీన్ పర్ లాంటి సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు ఆర్.ఎస్. ప్రసన్న ఆరో స్థానంలో నిలువగా.. మెట్రో ఇన్ డినోతో అనురాగ్ బసు ఏడో స్థానంలో నిలిచాడు.

# అఖండ 2లో బోయపాటి శ్రీను కుమారుడు..





**టాలీవుడ్‌లో** హిట్ కాంబినేషన్ అంటే వెంటనే గుర్తొచ్చేది బాలకృష్ణ, బోయపాటి శీను. ఈ ఇద్దరూ మరోసారి బాక్సాఫీస్‌పై దండయాత్ర చేసేందుకు సీక్వెల్ ప్రాజెక్ట్ అఖండ 2తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని తెలిసిందే. టాలీవుడ్‌తోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ మూవీ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ఇప్పటికే ప్రమోషనల్ టూర్‌లో బిజీగా ఉన్నారు.

సినిమా విడుదల నేపథ్యంలో బోయపాటి శ్రీను ఎక్స్ ద్వారా తన అభిప్రాయాలను అభిమానులతో షేర్ చేసుకుంటున్నాడు. ఈ చిత్రంలో బోయపాటి శీను చిన్న కుమారుడు వర్షిత్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తాను అఖండ 2లో ఒక పాత్రలో నటిస్తున్నానని వర్షిత్ చెప్పినప్పటికీ.. ఆ వివరాలేంటనేది మాత్రం చెప్పలేదు. అయితే వర్షిత్ తండ్రి బోయపాటి మాత్రం దీనిపై క్లారిటీ ఇచ్చేశాడు.

వర్షిత్ అఖండ 2లో భక్త ప్రహ్లాదుడిగా కనిపించబోతున్నాడని చెప్పాడు. ట్రైలర్‌ను సరిగ్గా గమనిస్తే ప్రహ్లాదుడి గెటప్‌లో ఉన్న కిడ్‌ను చూడొచ్చు. మరి బోయపాటి అఖండ 2లో భక్త ప్రహ్లాదుడి పాత్రను ఎలా డిజైన్ చేశాడు.. కథకీ భక్త ప్రహ్లాదుడిగా ఎలాంటి లింక్ ఉంటుందని మాత్రం సస్పెన్స్‌లో పెట్టాడు. ఈ చిత్రంలో ఆదిపినిశెట్టి విలన్‌గా నటిస్తున్నాడు. హర్షాలి మల్హోత్రా, పూర్ణ, కబీర్ దుహన్ సింగ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఇప్పటికే లాంచ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఫస్ట్ పార్టుకు మించిన స్కోర్ సీక్వెల్‌లో గూస్ బంప్స్ తెప్పించడం ఖాయమని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. అఖండ 2 చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# వర్కింగ్ అవర్స్‌తో సినిమా నడవదు

### ఔట్‌పుట్ రావాలంటే..సమిష్టిగా పనిచేయాల్సిందే

### తాజాగా నటులు రానా, దుల్కర్ సల్మాన్ వ్యాఖ్యలు





**బాలీవుడ్** స్టార్ నటి దీపికా పదుకొణెళి ఇటీవల వర్కింగ్ అవర్స్‌పై చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. రోజుకు ఎనిమిది గంటల పని చాలు..అతిగా వర్క్ చేయడం ఆరోగ్యానికి మంచిది కాదు అని ఆమె చెప్పిన మాటలు హాట్ టాపిక్ అయ్యాయి. ఈ వ్యాఖ్యల కారణంగా ఆమెను 'స్పిరిట్', 'కల్కి 2' ప్రాజెక్టుల నుంచి తప్పించేశారని వచ్చిన వార్తలు మరింత వివాదాన్ని రేకెత్తించాయి. జీవితం-పని మధ్య బ్యాలెన్స్ చాలా అవసరం అని దీపిక చెప్పిన మాటలకి పలువురు సెలబ్రిటీలు ఆమెకు మద్దతు తెలిపారు. మనసు, శరీరం ఒత్తిడిలో ఉన్నప్పుడు మంచి అవుట్‌పుట్ సాధ్యం కాదని కూడా ఆమె స్పష్టం చేశారు. అయితే ఈ వివాదంపై నటుడు దగ్గుబాటి రానా తాజాగా స్పందించారు. సినిమా ఇండస్ట్రీ సాధారణ ఉద్యోగం కాదు. నటన ఒక లైఫ్‌స్టైల్. ఎనిమిది గంటలు కూర్చొని అద్భుతమైన అవుట్‌పుట్ ఇచ్చే ఫీల్డ్ ఇది కాదని రానా వెల్లడించారు. ఒక మంచి సీన్ రావాలంటే కెమెరా నుంచి లైటింగ్ వరకు, నటీనటులు నుంచి టెక్నీషియన్ల వరకూ అందరూ సమయం పట్టించుకోకుండా అంకితభావంతో పని చేస్తారని ఆయన అన్నారు. ఇక్కడ 8 గంటల రూల్ ప్రాక్టికల్‌గా చాలా కష్టం అని స్పష్టం చేశారు. నటుడు దుల్కర్ సల్మాన్ కూడా ఈ విషయంపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు. వివిధ పరిశ్రమలలో వర్క్ మోడల్ ఒక్కో రకంగా ఉంటుంది. తెలుగులో మహానటి చేస్తున్నప్పుడు కొన్నిసార్లు సాయంత్రం ఆరు గంటలకే షూటింగ్ అయిపోయేది. తమిళంలో పరిస్థితి కొంచెం వేరుగా ఉంటుంది. ఆదివారాలు కూడా సెలవు ఇస్తారు. ఒక రోజు అతిగా పనిచేయడం కంటే, రోజూ కొంచెం అదనంగా పనిచేయడం బెస్ట్ అని దుల్కర్ స్పష్టం చేశారు. ఇండస్ట్రీ ధోరణి, ప్రాజెక్ట్ డిమాండ్స్ మీద వర్కింగ్ అవర్స్ ఆధారపడి ఉంటాయి అని ఆయన స్పష్టం చేశారు. మలయాళంలో షూటింగ్ ప్రారంభించిన తర్వాత ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా తెలియదు.. ఇక తమిళంలో ఈ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఒక రోజు అదనపు షూటింగ్ కంటే.. రోజూ కొన్ని గంటలు అదనంగా పనిచేయడం సులువే కదా' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీపికా పదుకొణెళి వ్యాఖ్యలపై రానా,దుల్కర్ స్పందించడంతో సినీ పరిశ్రమలో వర్కింగ్ అవర్స్‌పై చర్చ మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది.

# ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?



ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు-ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెళి పలు కారణాల వలన తప్పకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా విడుదలైంది.

# విడుదల తేదీని ప్రకటించిన కార్తీ 'అన్నగారు వస్తారు'

స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్. తెలుగులో ఈ చిత్రం అన్నగారు వస్తారు అనే పేరుతో విడుదల కాబోతుంది. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జిఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్



పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాను డిసెంబర్ 12న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్దార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## 282 పంచాయతీ సర్పంచ్ పదవులకు 2,116 నామినేషన్లు

**అదనపు జిల్లా కలెక్టర్, డివిజన్ రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**




మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోనీ పది మండలాల్లో గ్రామపంచాయతీల ఎన్నికల నామినేషన్ ఆఖరి రోజు మంగళవారం 282 గ్రామపంచాయతీల సర్పంచ్ పదవులకు 2,116 నామినేషన్లు, 2418 వార్డులకు 6,120 నామినేషన్లు వచ్చినట్లు అదనపు జిల్లా కలెక్టర్, డివిజన్ రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ మంగళవారం అర్ధరాత్రి విలేఖరులకు జారీ చేసిన ప్రకటనలో తెలిపారు. మాడగులపల్లి మండలంలో 28 పంచాయతీ సర్పంచ్ లకు 177, 238వార్డులకు 582, వేములపల్లి 12 పంచాయతీ లకు 114, 116 వార్డులకు 367, మిర్యాలగూడ 46 పంచాయతీలకు 360, 394వార్డులకు 1096, దామరచర్ల 35పంచాయతీలకు 310, వార్డులు302 వార్డులకు 817, అడవిదేవులపల్లి 13 గ్రామ పంచాయతీలకు 102, 108 వార్డులకు 290, త్రిపురారం 32 పంచాయతీ సర్పంచ్ లకు 200, 270 వార్డులకు 613, నిడమానూరు 29 పంచాయతీ లకు 133, 256 వార్డులకు 600, అనుముల 24 పంచాయతీలకు 149,202 వార్డులకు 404, తిరుమలగిరి సాగర్ 35 పంచాయతీలకు 236, 288 వార్డులకు 616, పెద్దవుర 28 పంచాయతీలకు 231నామినేషన్లు, 244వార్డులకు 735 నామినేషన్లు వచ్చినట్టు తెలిపారు.

## ఆలేరులో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం




**ఆలేరు/ అక్షిత న్యూస్:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు మండల విద్యా అధికారి ఎర్ర లక్ష్మి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దివ్యాంగులను కించపరచకుండా వారిని కూడా మనలో ఒకరిగా సమానంగా వాళ్లకు అన్ని విషయాల్లో సహకారం అందించాలని కోరారు. ఎక్కడ కూడా కించపరచకుండా సమానత్వంతో మెలిగేలా చూడాలి, అన్ని రంగాలలో అందరితో పాటు సమానంగా ఉండేలాగా, వారి లోపాలను గుర్తు చేయకుండా, లోపాన్ని మర్చిపోయాలా ప్రోత్సహించాలని అని అన్నారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని భారతమ్మ ను, దివ్యాంగుల రాష్ట్ర బాధ్యులు గుజ్జ అశోక్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మీడియా సెంటర్, ఎంసిఎంసి కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్




**నారాయణపేట, అక్షిత ప్రతినిధి:**

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్,మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెల్ ను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తా పట్నాయక్ వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కంట్రోల్ రూమ్ ను సందర్శించి ఎన్నికలతో ముడిపడిన అంశాలకు సంబంధించి ఫోన్ ద్వారా ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా అని ఆరా తీశారు.

## ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**నారాయణపేట ,అక్షిత ప్రతినిధి:**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తా పట్నాయక్,సాధారణ పరిశీలకురాలు (ఎన్నికలు) సీతా లక్ష్మీ సమక్షంలో బుధవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు.జిల్లాలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 67 గ్రామ పంచాయతీల సర్పంచ్,572 వార్డుల స్థానాలకు,572 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు.ర్యాండమైజేషన్ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్,డీపీఓ సుధాకర్ రెడ్డి,డీపీ ఆర్ ఓ రషీద్ పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాల పరిశీలన పూర్తి

**ఎంపిడిఓ ఎం.శేషగిరీశర్మ**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలో నామినేషన్ పత్రాల పరిశీలన బుధవారం పూర్తయ్యింది. మండలంలోని 46 గ్రామపంచాయతీల సర్పంచ్ పదవులకు దాఖలైన 360 నామినేషన్ పత్రాలలో 248పత్రాలు, 394వార్డులకు దాఖలైన 1096 నామినేషన్ పత్రాలలో 990 పత్రాలు సక్రమంగా ఉన్నాయనీ ఎంపిడిఓ ఎం.శేషగిరీశర్మ తెలిపారు. మండలంలోని 13క్లస్టర్ కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిబ్బంది నిర్వహించిన నామినేషన్ పత్రాల పరిశీలనలో సక్రమంగా ఉన్న వాటిని నిర్ధారించారు. రెండు, మూడు సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం పత్రాలు తప్ప అభ్యర్థులు తిరస్కరింప బడలేదని తెలిసింది.

# ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలి

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**తేమ శాతం చూసి, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశం**





**వనపర్తి, అక్షిత ప్రతినిధి :**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా కొనసాగించాలని, రైతుల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని వనపర్తి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ వనపర్తి, పెబ్బేరు మండలాల్లో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గోదాములను తనిఖీ చేశారు. ముందుగా వనపర్తి మండలంలోని నాచహళ్లి ఐకేపీ (ఐకేపీ) కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులతో ఆయన మాట్లాడారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చే ముందు తాలు, పొల్లు లేకుండా శుభ్రం చేసుకుని తీసుకురావాలని రైతులకు సూచించారు. అనంతరం సెంటర్ ఇన్చార్జితో మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, తేమ శాతాన్ని ఖచ్చితంగా సరిచూసిన తర్వాతే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. అనంతరం పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి వెళ్ళిన అదనపు కలెక్టర్, అక్కడ ఏఈఓ జారీ చేస్తున్న టోకెన్లను పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సీరియల్ పద్ధతిలో వరుస క్రమంలో టోకెన్లు జారీ చేయాలని ఏఈఓను ఆదేశించారు. ఆ తరువాత పెబ్బేరు మండలంలోని సూగురు గ్రామంలోని ఎస్.డబ్ల్యూ.సి గోదామును సందర్శించి, అక్కడ డెలివరీ అవుతున్న సీఎంఆర్ బియ్యం నాణ్యతను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేని బియ్యం వస్తే వెంటనే తిరస్కరించాలని, వాటిని సంబంధిత మిల్లుకు వెనక్కి పంపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. చివరగా పెబ్బేరు మండలంలోని సత్యసాయి ఇండస్ట్రీస్ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లు యజమానితో మాట్లాడి, యాసంగి 2024-25 సీజన్ కు సంబంధించిన సీఎంఆర్ (సీఎంఆర్) డెలివరీలను ఎటువంటి జాప్యం లేకుండా, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, మిల్లర్లు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జగన్, పెబ్బేరు తహసీల్దార్ మురళి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### పారదర్శకంగా నామినేషన్

# పత్రాల పరిశీలన

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిడమనూరు, అక్షిత న్యూస్ :**



నామినేషన్ పత్రాల పరిశీలనను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చెప్పారు. బుధవారం ఆమె నిడమనూరు , ముకుందాపురం గ్రామపంచాయతీలలో నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని పరిశీలించారు.

ఎన్ని నామినేషన్లు వచ్చాయని ?ఎన్ని రిజక్ట్ చేశారని? అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు,



బ్యాంక్ అకౌంట్ బుక్స్ పై ఆరా తీశారు. ప్రతి అభ్యర్థి సమర్పించిన పత్రాలు పూర్తిగా సమాచారంతో ఉండేలా చూడాలని అన్నారు. నామినేషన్ల పరిశీలనలో అధికారులు అత్యంత బాధ్యతతో నిజాయితీగా వ్యవహరించాలని చెప్పారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, తహసిల్దార్ జయకృష్ణ, ఎంపీడీవో హిమ బిందు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

### కేడెట్లు దేశభక్తి, సేవాభావం

# పెంపొందించుకోవాలి

**కల్నల్ ప్రశాంత్ కుమార్**

**మహబూబ్‌నగర్, అక్షిత ప్రతినిధి :**





8వ తెలంగాణ బెటాలియన్ ఎన్ సి సి ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక శిక్షణ శిబిరం (అన్యూవల్ ట్రైనింగ్ క్యాంప్) జెపిఎన్ సి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు విజయవంతంగా ముగిసింది.

నవంబర్ 25 నుంచి ప్రారంభమైన ఈ పది రోజుల శిబిరంలో మొత్తం 519 మంది కేడెట్లు వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి పాల్గొన్నారు. శిబిరంలో పాల్గొన్న కేడెట్లకు మ్యాప్ రీడింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్, ఫీల్డ్ క్రాఫ్ట్, ఫైర్ ఫైటింగ్, ఫైరింగ్ తదితర విభాగాల్లో ప్రత్యేక శిక్షణను అందించారు. క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందించే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు.




అంతేకాక, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో అనేక మంది కేడెట్లు రక్తదానం చేసి సేవాభావాన్ని ప్రదర్శించారు.

శిబిరాన్ని 8వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కె. సింగ్ పర్యవేక్షించారు. అలాగే హైదరాబాద్ గ్రూప్ ఎన్ సి సి కమాండర్ కల్నల్ ప్రశాంత్ కుమార్ శిబిరాన్ని సందర్శించి శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. కేడెట్లతో ముచ్చటించిన ఆయన దేశసేవలో ఎన్సీసీ పాత్రను వివరించి, నిబద్ధతతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.

ఈ శిబిరం ద్వారా కేడెట్లు శారీరక దృఢత్వంతో పాటు సేవాభావం, నాయకత్వ నైపుణ్యాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యాలను అలవర్చుకున్నారని నిర్వాహకులు తెలిపారు.

# లంచం నేరం

**మహబూబ్‌నగర్, అక్షిత ప్రతినిధి :**



ఆంటి-కరప్షన్ వీక్%-%2025 సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.

వారాంతం పాటు జరగనున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా సిద్ధం చేసిన ఆంటి-కరప్షన్ అవగాహన పోస్టర్ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలందరి మధ్య అవినీతిని నిర్మూలించేందుకు అవసరమైన అవగాహన, బాధ్యత మరియు పారదర్శకతను పెంపొందించడానికి ఇటువంటి కార్య క్రమాలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నిరంతర అవగాహన, నైతిక విలువలు, ప్రజల భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ వ్యవస్థల్లో నిజాయితీ, సమగ్రత మరింత బలపడుతుందని తెలిపారు.

ఆంటి-కరప్షన్ బ్యూరో, మహబూబ్‌నగర్ రేంజ్ ఈ వారంలో అనేక కార్యక్రమాలు చేపట్టింది. అవగాహన డ్రైవ్ లు,పోస్టర్ల పంపిణీ, ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్‌రీచ్ కార్యక్రమాలు, సిబ్బంది ప్రజలకు అవగాహన సెషన్లు నిర్వహించడం వంటివి ఇందులో భాగం. అవినీతి చర్యలను అరికట్టడం, ప్రజల్లో అప్రమత్తతను పెంచడం, అవినీతి రహిత పరిపాలన సమాజ ఆర్థికాభివృద్ధికి కీలకమని తెలియజేయడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం.కలెక్టరేట్‌కు చెందిన పలువురు అధికారులు, అలాగే ఇన్స్పెక్టర్లు ఎస్.ఎ. ఖాదర్ జిలాని, పి. లింగస్వామి మరియు ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారికి ఘన నివాళులు

**బిసి జెఎసి నాయకులు**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపులోనీ తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో, శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా బుధవారం ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీయాదవ్, బీసీ నాయకులు జ్వాలా వెంకటేశ్వర్లు యాదవ్, రిటైర్డ్ ఉ ద్యోగి గోపయ్య, శివయ్య, కిరణ్ , అంజయ్య, లైబ్రరీ ఎన్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## పటిష్టంగా భద్రతా చర్యలు

**బోర్డర్ చెక్‌పోస్టులను ఆకస్మిక పరిశీలన**

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట ,అక్షిత ప్రతినిధి:**

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దు ప్రాంతాలలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం ఆకస్మికంగా పలు చెక్‌పోస్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణపేట మండలంలోని జలాల్పూర్ చెక్‌పోస్ట్ (కర్ణాటక బోర్డర్),దామరగిద్ద సమీపంలోని కానుకుర్తి బోర్డర్ చెక్‌పోస్ట్ లను ప్రత్యక్షంగా సందర్శించి,అక్కడ విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బంది, ఎస్ఎస్‌టి టీమ్‌లను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఎన్నికల సందర్భంలో అక్రమ రవాణా,మద్యం,డబ్బు మరియు ఇతర విలువైన వస్తువుల ప్రవేశాన్ని నిరోధించేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచిస్తూ వాహనాల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలి అని అనుమానాస్పద వ్యక్తులు,వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని అవసరమైతే వీడియో రికార్డింగ్‌తో తనిఖీలు కొనసాగించాలని ఎస్పీ తెలిపారు.జిల్లాలో పరిధిలో మొత్తం 06 బోర్డర్ చెక్‌పోస్టులు,05 ఎస్ఎస్‌టి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. సరిహద్దు మార్గాలన్నింటి లోనూ మరియు గ్రామ పరిధిలోని మార్గాలను కూడా నిరంతరం నిఘా ఉంచి తనిఖీలు చేయాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగడానికి పోలీసు శాఖ పూర్తి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఎస్పీ తెలిపారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక
గురువారం, డిసెంబర్ 04, 2025
www.aakshitha.com


# జీడిమెట్ల ట్రాఫిక్ సిబ్బంది కక్కుర్తి

## రూ.500 తీసుకుంటున్న వీడియో వైరల్

**అక్షిత న్యూస్ / గాజులరామారం:**







లంచం.. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ స్థాయి అధికారులకు మంచి ఆదాయ వనరు.. ప్రభుత్వం ఇచ్చే జీతం సరిపోదో.. లేక వేరే కారణమో తెలీదు గానీ చేతివాటం కామన్ అయిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడో చోట లంచం తీసుకుంటూ నిత్యం ఏసీబీకి అడ్డంగా పట్టుబడుతుంటారు ప్రభుత్వ ఉద్యోగులు అయినా కొంత మందిలో మార్పు రావడం లేదు , దొరికితేనే కదా ఇబ్బంది , లేకుంటే దొరే అనుకున్నాడు ఆ ట్రాఫిక్ సిబ్బంది . ట్రాఫిక్ వాయిలెన్స్ లో పట్టుపడ్డ ఆ యువకుడికి బుద్ధి చెప్పాల్సింది పోయి%ొ%.డబ్బులకు కక్కుర్తిపడి వంకర బుద్ధి చూపించాడు%ొ%.చదువుకునే యువకుల వద్ద 500 లంచం తీసుకుని వదిలేసాడు%ొ%ఈ వ్యవహారం కాస్త యువకులు వీడియో తియ్యటంతో బయటపడింది. రోడ్ యాక్సిడెంట్స్ నివారించటానికి సైబరాబాద్ పరిధిలో ఈ మధ్య కాలంలో రాత్రి , పగలు అనే తేడా లేకుండా వాహనాలు తనిఖీలు చేస్తున్నారు ట్రాఫిక్ పోలీసులు. ఈ తనిఖీలో వందల మందికి ఫైన్స్ వేస్తూ ప్రత్యేక కౌన్సిలింగ్ సెక్షన్ కూడా నిర్వహిస్తున్నారు కానీ ఈ తనిఖీల్లో జేబులు నింపుకోవటం అలవాటు చేసుకున్న ఆ ట్రాఫిక్ సిబ్బంది కాస్త బాగా చేతివాటం చూపిస్తూ, అందిన కాడికి నొక్కేస్తూ ఫైన్స్ వెయ్యకుండా దొరికిన వాహనాలను వదిలేస్తున్నాడు. బుధవారం రోజు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ బయటే జరిపిన తనిఖీల్లో ఆ సిబ్బందికి డబ్బులిస్తూ యువకులు ఆ వ్యవహారం అంత వీడియో తియ్యటంతో అసలు విషయం బయటపెట్టారు.

ఎప్పటిలానే తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులకు ట్రాఫిక్ వాయిలెన్స్ లో ఓ యువకుడు దొరికాడు .సాధారణంగా ఆ వాయిలెన్స్ ని బట్టి వారికి 1000-5000 ఫైన్ వేసి కౌన్సిలింగ్ ఇస్తారు కానీ ఆలా చెయ్యని ఆ ట్రాఫిక్ సిబ్బంది వారికి ఫైన్ కడితేనే బైక్ కీ ఇస్తా అనటంతో చేసేది లేక అంత డబ్బు లేదని కానిస్టేబుల్ ను ప్రాధేయ పడ్డాడు, దాంతో ఎంత డబ్బుందని అడిగి వారి వద్ద వున్న 500కు ఒప్పందం కుదుర్చుకున్నాడు.

ఎవరికి కనిపించకుండా సెల్ ఫోన్ కింద పెట్టివ్వమని యువకుడికి చెప్పటంతో, అలానే సెల్ ఫోన్ కింద 500 పెట్టి దూరంగా మరి కొన్ని వాహనాలను ఆపుతున్న ఆ సిబ్బందికి డబ్బులు ఇస్తూ మొత్తం వీడియో తీసారా యువకులు. యువకులు తీసిన వీడియో లో సదరు వ్యక్తి గమ్మున యువకుడు ఇచ్చిన 500 తీసుకొని ఏమి తెలియనట్లు చేతిలో మడత పెట్టేసాడు , గమత్తు ఏంటంటే ఇదంతా ఆ లేడీ ఎస్ఐ నిల్చొని ఉన్న స్థలానికి కూత వేటు దూరంలోనే జరిగింది. ఇలా డబ్బులు తీసుకుంటూ వీడియోలో చిక్కడం నగరంలో ఇదేం మొదటి సారి కాదు%ొ%గతంలో వంద ఇస్తే బండి ఇచ్చే రోజులు పోయాయి. ఇప్పుడు వంద కాస్తా 500 అయ్యింది. అక్కడక్కడా ఇలాంటి చేతి వాటం చూపిస్తూనే వున్నారు%ొ %వెహికల్స్ కి చలాన్లు వెయ్యటం మీదనే కాకుండా ఇలాంటి వారిపై కూడా ఉన్నతాధికారులు ఫోకస్ పెట్టాలంటున్నారు చుట్టుపక్కల జనం.

### జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ వివరణ

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట సిబ్బంది వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలపై వివరణ కోరగా, అలాంటి విషయం తమ దృష్టికి రాలేదని ట్రాఫిక్ సీఐ తెలిపారు. తనిఖీల సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు చలానాలు జారీ చేస్తున్నామని చెప్పారు. సిబ్బంది ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు .

# 6న అంబేద్కర్‌కు శాస్త్రీయ సంగీతంతో నివాళి

## ముంబైకర్లకు ఆహ్వానం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



శాస్త్రీయ సంగీతంతో మహాపరినిర్వాన్ దివస్ కు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. డిసెంబర్ 6న ఉదయం 6గంటలకు ముంబై ప్రభాదేవి లోని రవీంద్ర నాట్య మందిర్ హాల్లో ప్రఖ్యాత భారతీయ శాస్త్రీయ సంగీతం ద్వారా దివ్య స్వరాలతో నిండనుంది. దాని పేరే "భీమాంజలి". భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ నిష్ణాతుడైన వయోలిన్ విద్వాంసుడికి సంగీత నివాళి అర్పించానున్నారు. ఐతే ఈ హాలహదకరమైన ఈవెంట్ కు సంగీత అభిమానులు అన్ని వర్గాల నుంచి వేలాది మంది ఉదయం నిశ్శబ్దంలో గుమిగూడి, రాగం, లయతో సార్వత్రిక భాష ద్వారా తమ నివాళులు అర్పించనున్నారని మంగళవారం ప్రెస్ మీట్ లో నిర్వాహకులు వెల్లడించారు. ఈ సంబురం దేశపు అత్యుత్తమ శాస్త్రీయ విద్వాంసుల సముదాయంతో జరగనుంది. ప్రముఖంగా ప్రఖ్యత ఉస్తాద్ సుజాత్ హుస్సేన్ ఖాన్ (సితార్), పండిత్ రాజేంద్ర ప్రసన్న (వేణువు), పండిత్ అతుల్ కుమార్ ఉపాధ్యాయ్ (వయోలిన్), పండిత్ ముఖేష్ జాదవ్ (తబలా), పండిత్ శ్రీధర్ పార్థసారథి (మృదంగం) వీటి ద్వారా ప్రతి కళాకారుడు తన ప్రత్యేక నైపుణ్యాన్ని ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి ఐఏఎస్ అధికారి డాక్టర్ హర్షదీప్ కాంబ్లే (ప్రిన్సిపల్ సెక్రటరీ, సోషల్ జస్టిస్ %ు% స్పెషల్ అసిస్టెన్స్ డిపార్ట్‌మెంట్ మహారాష్ట్ర ప్రభుత్వం), ఆర్గనైసింగ్ కమిటీ కోర్డినేటర్ యాంకర్ గా డాక్టర్ విజయ్ కదం నిర్వహించనున్నారని

# దివ్యాంగుల సాధికారతే లక్ష్యం

## దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలులి

## వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత మన అందరిది

## ప్రతి నెలా చివరి శనివారం దివ్యాంగులకు ప్రజావాణి తరహా కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, అక్షిత ప్రతినిధి:**





దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలని, దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉ ఒదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.

బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని "సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం అనే నేపథ్యం" తో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ( స్కిల్ డెవలప్మెంట్) లో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్/ జిల్లా సంక్షేమ అధికారి సంచిత్ గంగ్వర్ అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుంచి అన్ని రంగాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని ఆమె తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఇక నుంచి ప్రతినెలా చివరి శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజావాణి తరహాలో దివ్యాంగుల సమస్యలపై వినతులు స్వీకరించడం జరుగుతుందని, దివ్యాంగులు కలెక్టరేట్ కు వచ్చి తమ సమస్యలు తెలిపితే అక్కడే ఉన్న సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు. చేయాల్సిన పనులు ఇంకా చాలా ఉన్నాయని, ప్రతీ శాఖలో ఉ ఒడే పథకాల గురించి వివరిస్తామని చెప్పారు. దివ్యాంగులు తమకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగుల కోసం కొన్ని ప్రత్యేక పథకాలు ఉన్నాయని, కానీ వాటి గురించి అవగాహన లేకపోవడం వల్ల దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవడం లేదని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న యూడీఐడీ కార్డులకు గాను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్యాంగుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఈ రోజు నుంచి అందరం ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు.

దివ్యాంగులు దివ్యాంగుల స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల వడ్డీలేని ఋణాలు వస్తాయనీ వాటిని వినియోగించుకొని ఆర్థిక స్థిరత్వం సాధించాలని దివ్యాంగులకు సూచించారు. జిల్లాలో దివ్యాంగుల విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో వారికి సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం దివ్యాంగుల సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో తెలియజేసిన పలు డిమాండ్లపై కలెక్టర్ స్పందించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తుందని, అందులో భాగంగానే దివ్యాంగుల సామర్థ్యాలు, ప్రతిభను వెలికితీసే విధంగా ఇలాంటి వేదికలను ఏర్పాటుచేయడం దివ్యాంగుల పురోభివృద్ధికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. మన సమాజం మరింత సమగ్రతతో, అభివృద్ధి దిశగా సాగాలంటే దివ్యాంగులను ప్రోత్సహించడం, వారి కోసం సౌకర్యాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. దివ్యాంగులు దైవంతో సమానం అని, వారు విభిన్న ప్రతిభా పాటవాలు కలిగిన వారని అన్నారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు దివ్యాంగులకు అందించిన సేవలను వివరించారు. దివ్యాంగుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, అర్హులైన దివ్యా%శీ%గులు వాటిని వినియోగించుకొని స్వయం సమృద్ధిని సాధించాలని కోరారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పటివరకు చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. డిఆర్ డి ఓ మొగులప్ప మాట్లాడుతూ.. దివ్యాంగులు తాము ఒంటరి అన్న భావనలో ఎప్పుడూ ఉ ఒడరాదని, సమాజం కూడా వారికి తోడుగా, వారి ఎదుగుదలలో అండగా నిలవాల్సిన అవసరముందని అన్నారు. డిఆర్ డి ఏ ద్వారా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతు%శీ%దని, తద్వారా దివ్యాంగులు ఐక్యతతో వారి సమస్యలపైన చర్చించుకునే వీలుండడంతో పాటు, ఎవరిపైనా ఆధార పడకుండా ఈ సంఘాల ద్వారా దివ్యాంగులు అంతా కలిసికట్టుగా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు.దివ్యాంగుల సంక్షేమం కోసం డి ఆర్ డి ఏ ద్వారా జిల్లాలో చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

అనంతరం ఇటీవల జిల్లాకేంద్రంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు అందరికీ కలెక్టర్, అదనపు కలెక్టర్ చేతుల మీద మెడల్స్, బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, సిడిపిఓ జయ,డి ఆర్ డి ఏ, డిపిఎం, ఏ పి డి లు,ఎఫ్ ఆర్ వో సాయి,డీసీపీఓ కరిష్మా, టి డబ్ల్యు ఓ సిబ్బంది భారతి, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్ గౌడ్, నాయకులు అజీజ్ ఖాన్, కాశప్ప,రాధా,జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

## క్యాతన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఎం పార్టీ అభ్యర్థి నామినేషన్ వేసిన పి.శివకుమార్



**నారాయణపేట , అక్షిత ప్రతినిధి:**

రెండో విడత పంచాయితీ ఎన్నికల్లో భాగంగా దామర గిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామ సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పిల్లి శివకుమార్ మంగళవారం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. గత 25 సంవత్సరాల నుండి ప్రజా జీవితంలో ప్రజా సమస్యలపైన గ్రామ సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తున్న ప్లీజ్ శివ కుమార్ కి గ్రామంలో ప్రజల ఆధారంగా ఉంది.రెండు దాపల్లో సర్పంచ్ ఎన్నికల్లో రెండవ పేజీలో నిలిచారు. గ్రామ నీటి సమస్య,కరెంటు సమస్య,కూలీల సమస్య, తదితర సమస్యల పైన నిరంతరం పోరాటం చేసే వ్యక్తిగా శివకుమార్ ఉన్నారు. గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయని,గ్రామ ప్రజలు ఆలోచించి ప్రజా జీవితంలో ఉన్న నాకు ఒకసారి సర్పంచ్ గా విజయాన్ని అందిస్తే గ్రామాన్ని జిల్లాలోనే ప్రథమంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఐజేయు మహాధర్నాకు తరలిన అందోల్ జర్నలిస్టులు




**అందోల్, అక్షిత న్యూస్:**

టియుడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టు యూనియన్ పిలుపుమేరకు బుధవారం హైదరాబాదులో రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాకు అందోల్ నియోజకవర్గం నుండి ఆందోల్, టేక్మాల్ ,అల్లాదుర్గం, వట్టిపల్లి మండలాల జర్నలిస్టులు భారీ మొత్తంలో వెళ్లి ధర్నాలో పాల్గొన్నారు. ప్రభుత్వము కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం హెల్త్ కార్డులు, సకాలంలో అక్రిడేషన్లు రెన్యువల్ చేయకపోవడం పట్ల ప్రభుత్వం కాలయాపన చేసిందని రాష్ట్ర ఐజేయు పిలుపు మేరకు ధర్నాలో భారీ మొత్తంలో పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గం జర్నలిస్టు నాయకులు యాదగిరి, భూమయ్య, వెంకట్ రెడ్డి, రాజేందర్, సుమన్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వికలాంగుల వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నె పోచయ్యకు సన్మానం

**అందోల్, అక్షిత న్యూస్:**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో అందోల్ మండలం రాంసాని పల్లి గ్రామానికి చెందిన జిల్లా వికలాంగుల వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే పోచయ్యకు అవార్డు ప్రధానం చేసి సన్మానించారు. అంగవైకల్యం కలిగి ఉన్నప్పటికీ సమాజ సేవకై జర్నలిస్టుగా సేవలు అందిస్తున్న మన్నే పోచయ్యను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073